## రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు **కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** జిల్లా నందు **జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల** రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 271 | కర్నూలు | బుధవారం, 14 ఫిబ్రవరి 2024

పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన **గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి** జిల్లాల నందు **బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు** మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675


# జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే

- జగన్ మాటలకు జాలి పడొద్దు
- రోజుకో మోసం, పూటకో అబద్ధం
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

ఏపీ సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్ధాలేనని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. రోజుకో మోసం, పూటకో అబద్ధం అనేలా ఆయన పాలన సాగుతోందన్నారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన 'శంఖారావం' సభలో లోకేశ్ మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్ తీయని మాటలు చెప్పారని.. అధికారంలోకి రాగానే అన్నీ మర్చిపోయారన్నారు. ఏటా డీఎస్సీ అని చెప్పి ఎన్నికల ముందు నోటిఫికేషన్ ఇవ్వడమేంటని ప్రశ్నించారు. తెదేపా-జనసేన ప్రభుత్వం రాగానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. రెండు నెలలు ఓపిక పట్టాలని.. నిరుద్యోగులు అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఈ మధ్య జగన్.. మీ బిడ్డ.. మీ బిడ్డ.. అని అంటున్నారని.. ప్రజలు జాలి చూపించొద్దని సూచించారు. పొరపాటున జగన్ ఎన్నికల్లో గెలిస్తే మీ బిడ్డనే కదా.. మీ భూమి తీసుకుంటానంటారని లోకేశ్ ఎద్దేవా చేశారు. "రూ.కోట్లు ఖర్చు పెట్టి యాత్ర-2 సినిమా తీశారు. అది వైకాపాకు అంతిమయాత్రగా మారింది. డబ్బులిచ్చి సినిమాకు వెళ్లమన్నా.. ఎవరూ పోవడం లేదు. తెదేపా హయాంలో జరిగిన నిర్మాణాలకు జగన్ రంగులు వేసుకుంటున్నారు. ఆయన్ను చూస్తే కోడికత్తి.. చంద్రబాబును చూస్తే కియా కారు గుర్తొస్తుంది. జగన్ ప్రిజనరీ.. చంద్రబాబు విజనరీ. తెదేపా అధినేతను అరెస్టు చేస్తే పార్టీ కార్యకర్తలు భయపడతారని అనుకున్నారు. కేసులకు భయపడేది లేదని జగన్ గుర్తుంచుకోవాలి. బాంబులకే భయపడని కుటుంబం మాది.. పనికిమాలిన కేసులకు భయపడతామా?అవినీతిపై చర్చకు సిద్ధమని జగన్‌కు సవాల్ చేస్తున్నా.. ఎవరు ఎంత అవినీతి చేశారో చర్చలో తేలిపోతుంది. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ బోర్డులు పెడుతున్నారు. మీ తల్లి, సోదరే మిమ్మల్ని నమ్మడం లేదు.. మేమెలా నమ్ముతాం? ప్రాణహాని ఉందని షర్మిల, సునీత చెప్పే పరిస్థితి వచ్చింది. ఇంట్లో ఉన్న మహిళలకే రక్షణ కల్పించలేని జగన్.. రాష్ట్ర ప్రజలకు కల్పించగలరా?జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన షర్మిలను బెదిరిస్తున్నారు. జగన్‌ను చూస్తే కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్ గుర్తొస్తారు. ఆయనకు 2 బటన్లు ఉంటాయి. బల్లపై ఒక బ్లూ బటన్, బల్ల కింద ఎర్ర బటన్. బ్లూ బటన్ నొక్కితే ఖాతాలో రూ.10 పడతాయి.. ఎర్ర బటన్ నొక్కగానే రూ.100 పోతాయి. 9 సార్లు విద్యుత్, 3 సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. భవిష్యత్తులో పీల్చే గాలికీ జగన్ పన్ను వసూలు చేస్తారేమో" అని వ్యాఖ్యానించారు.



# విద్యార్థులు విదేశాలకు వెళ్లకుండానే విద్యనందిస్తాం

- వరల్డ్ క్లాస్ యూనివర్సిటీగా జేఎన్టీయూ జీవీ మారాలి
- విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

విజయనగరంలోని జేఎన్టీయూ జీవీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2007లో ఈ ఇనిస్టిట్యూట్ వంద ఎకరాలతో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారని తెలిపారు. వరల్డ్ క్లాస్ యూనివర్సిటీగా ఇది తయారు కావాలన్నారు. ఇందుకోసం ఏం కావాలన్నా అడగొచ్చని చెప్పారు. ఇనిస్టిట్యూట్ ఏర్పాడు చేయడమే కాదు.. అక్కడ అన్ని వసతలు కల్పించాలని ప్రభుత్వం ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే పోటీ పరీక్షలో కూడా ముందుండాలని అనేక మార్పులు తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.2000 ఆన్ లైన్ కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థులు విదేశాలకు వెళ్లకుండానే విద్య అందించాలని ప్రభుత్వం చూస్తోందని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈ నెలలోనే ముఖ్యమంత్రి ఈ ప్రోగ్రాంను ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీలో 1600 వందల మంది స్టూడెంట్స్ ఉన్నారు.. దానికి సరిపడ అన్ని ఫ్యాకల్టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇక్కడ 141 ఖాళీగా పోస్టులు ఇటీవలే నియమించామని తెలిపారు.అంతేకాకుండా.. 2200 పోస్టులు రాష్ట్రంలో ఖాళీగా ఉన్నాయని.. వాటికి నోటిఫికేషన్ ఇచ్చామని మంత్రి చెప్పారు. అయితే కొందరు కొన్ని సమస్యలపై కోర్టుకు వెళ్లారని.. వాటిని పరిష్కరిస్తామన్నారు. విద్యార్థులను అభివృద్ధి చేసి గోబల్ కాన్ఫరెన్స్ లలో మంచి ప్రెజెంటేషన్ ఇస్తే రాష్ట్రానికి పేరు వస్తోందని మంత్రి అన్నారు. నలభై వేల మందికి వివిధ కంపెనీలలో ఇంట్రెన్షిప్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు కోరామని.. ఇందుకు స్టైఫండ్ ఇచ్చే ఏర్పాట్లు చేశామన్నారు. మరోవైపు.. ప్రతి విద్యార్థికి ఆంబీషన్ ఉండాలి.. లేకపోతే ఇబ్బందులు పడతారని తెలిపారు.

# నైరాశ్యంలో ముఖ్యమంత్రి జగన్

- వాగ్దానాలు విస్మరించి జగన్ రైతులను అవమానించారు
- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

ముఖ్యమంత్రి జగన్ నిజంగా రైతుల పక్షపాతి అయితే వారంతా ఎందుకింత నైరాశ్యంలో ఉన్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నించారు. తమ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా ప్రచారం చేసుకుంటోన్న సీఎం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి అవమానించిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. ప్రతి ఒక్కరి నెత్తిన రూ.2.5లక్షల అప్పు ఉంచారన్నారు. విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆమె ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.'విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు రైతులను ముందుండి నడిపిస్తామని జగన్ అధికారంలోకి రాకముందు చేసిన ప్రసంగాలకు వాస్తవాలకు మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంది. ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో నిలవడం అత్యంత ఆవేదన కలిగిస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన వ్యవసాయదారులను ఆదుకోలేదు. ధరల స్థిరీకరణ, విపత్తుల నిధులు ఏమయ్యాయి?నీటిపారుదల ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. అన్నమయ్య ప్రాజెక్టు నిర్వాసితులకు నేటికీ న్యాయం చేయలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద విడుదల చేస్తోన్న నిధులతో కనీసం సాగునీటి కాలువ మరమ్మత్తులు కూడా చేయించలేని దయనీయ పరిస్థితిలో పాలన సాగిస్తున్నారు. తనకున్న అలవాటు ప్రకారం బటన్ నొక్కి చివరికి రైతులకు కేంద్రం ఇస్తోన్న నిధులను కూడా లాగేసుకుంటున్నారు"అని మండిపడ్డారు.రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి రైతులను కూడా అరెస్టు చేస్తూ ప్రజాకంఠక పాలన సాగిస్తున్నారని భాజపా జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ ధ్వజమెత్తారు. వ్యవసాయ రుణాలు సక్రమంగా ఇవ్వడంలేదని, యాంత్రీకరణ



అటకెక్కించారని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందస్తు జాగ్రత్తలను సూచించే వాతావరణం కూడా రాష్ట్రంలో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏడు సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో తీసుకొని వాటి పూర్తికి సహకరిస్తామని ముందుకొచ్చినా సమగ్ర ప్రాజెక్టు నివేదిక పంపించే తీరిక కూడా జగన్ సర్కార్‌కు లేదని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేస్తున్నట్లు తన సొంత పత్రికల్లో ప్రకటనలు వేసుకోవడం సిగ్గుచేటన్నారు. పోలవరం ప్రాజెక్టు కింద అంచనాలు పెంచి నిధుల కోసం కేంద్రానికి వినతులు ఇస్తున్నారని, కేంద్రం నుంచి రూ. 55 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరైతే, అందులో పది వేల కోట్ల రూపాయలను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జే టాక్స్ పేరిట అందరిపై అదనపు భారం మోపుతున్నారని మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు విమర్శించారు.

# శ్రీవారికి ఒక్కరోజులో రికార్డుస్థాయిలో ఆదాయం

**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్ లో పుణ్యక్షేత్రాల గురించి చెప్పాలంటే మొదటగా గుర్తొచ్చేది తిరుమల తిరుపతి. ఏడుకొండలపై వేంచేసియున్న ఆ వేంకటేశ్వరుడిని ప్రతినిత్యం వేలమంది భక్తులు దర్శించుకుని తరిస్తారు. ప్రతిరోజూ స్వామివారికి హుండీ ఆదాయం ఒక కోటి నుంచి 3 కోట్ల రూపాయల వరకూ వస్తుంది. కానీ.. సోమవారం ఒక్కరోజే స్వామివారి హుండీ ఆదాయం రూ.5.48 కోట్లు వచ్చినట్లు టిటిడి వెల్లడించింది. శ్రీవారి హుండీ ఆదాయం ఇంతపెద్ద మొత్తంలో రావడం రికార్డని చెబుతున్నారు. సోమవారం ఒక్కరోజే స్వామివారిని 69,314 మంది భక్తులు దర్శించుకోగా.. వారిలో 25,165 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కుల్ని చెల్లించుకున్నారు.మంగళవారం స్వామివారి దర్శనార్థం 20 కంపార్ట్ మెంట్లలో భక్తులు వేచి చూస్తున్నారు. టైమ్ స్లాట్ టికెట్ లేని సర్వదర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతుంది. కాగా.. ఈ నెల 16వ తేదీన రథసప్తమిని పురస్కరించుకుని తిరుమల శ్రీకోదండ రామస్వామివారి ఆలయంలో వైభవంగా వేడుకలను నిర్వహించను న్నారు. ఆ రోజు ఉదయం 7 గంటలకు సూర్యప్రభ వాహనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.మార్చి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ తిరుపతి శేషాచల పర్వతమూలంలో వెలసియున్న శ్రీ కపిలేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 29న శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మార్చి 1న ధ్వజారోహణం, రాత్రి హంసవాహన సేవ ఉంటుంది. మార్చి 2- ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, మార్చి 3 %--% ఉదయం భూత వాహనం, రాత్రి సింహవాహనం, మార్చి 4 ఉదయం %--% మకరవాహనం, రాత్రి శేషవాహనం, మార్చి 5- తిరుచ్చి ఉత్సవం, రాత్రి %--% అధికారనంది వాహనం, మార్చి 6 ఉదయం %--% వ్యాఘ్ర వాహనం, రాత్రి గజవాహనం, మార్చి 7 ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి అశ్వవాహనం, మార్చి 8 ఉదయం రథోత్సవం, రాత్రి నందివాహనం, మార్చి 9న ఉదయం పురుషామృగవాహనం, సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. మార్చి 10 ఉదయం త్రిశూలస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, రాత్రి రావణాసుర వాహనం ఉంటుంది.


## శ్రీచక్ర కావలెను శ్రీచక్ర

శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు విజయవాడ ఆఫీస్‌లో పనిచేసేందుకు..

అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000,
అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు :
రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ

(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

స్టేట్ బ్యూరో 9963361675

# సీఎంతో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారం అధిష్ఠించిన నాటి నుంచి అనేక మంది బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తున్నారు. అదే తరుణంలో మరో బీఆర్ఎస్ నాయకురాలు కూడా అదే బాట పట్టారు. గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌లు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న శ్రీలత.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ టికెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికి.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్ తెలంగాణలో అధికారం కోల్పోయినప్పటినుంచి ఆ పార్టీ నాయకుల్లో అనేక మంది కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు ఆశక్తి చూపుతున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నలుగురు రేవంత్ రెడ్డిని కలవడంపై పెద చర్చే జరిగింది. అయితే, తమ నియోజకవర్గల్లో అభివృద్ధిపై నిధులు మంజూరు చేయాలని కోరేందుకే సీఎంను కాలిశాము తప్ప పార్టీ మారే ఉద్దేశం లేదని వారు చెప్పుకోచ్చారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా సీఎంను కలిసి.. హైదరాబాద్‌లోని పలు ప్రాజెక్టుల గురించి ఆయనతో చర్చించినట్లు తెలిపారు. అంతే కాదు కేటీఆర్‌తో అత్యంత సన్నిహితంగా మెలిగిన వారిలో ఒకరు మాజీ జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్. ఆయన కూడా ముఖ్యమంత్రిని కలిసి.. మల్కాజ్‌గిరి లేద సికింద్రాబాద్ లోక్‌సభ టికెట్ ఆశిస్తున్నట్లు రాజకీయ వార్గాల్లో చర్చలు వినిపిస్తున్నాయి.రామ్మోహన్ కలిసిన వారం వ్యవధిలోనే ఇప్పుడు డిప్యూటీ మేయర్ దంపతులు ముఖ్యమంత్రిని కలవడంతో ఇంకెంతమంది పార్టీని వీడనున్నారు అనే సందేహాలు మొదలైయ్యాయి. గత ఎన్నికల్లో జీహెచ్ఎంసీలో తక్కువ సీట్లు సాధించిన హస్తం పార్టీ.. ఈ సారి గెలుపే లక్ష్యంగా వ్యూహాలు సిద్దం చేస్తోంది. అందులో భాగంగానే ఈ చర్చలు జరుగుతున్నాయని పార్టీ వర్గల్లో చర్చలు సాగుతున్న.. వీటిపై మరి కొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఎన్నికల వేళ తెలుగు రాష్ట్రాలలో పెరిగిన ఉత్కంఠ

2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరవడుతోంది. సర్వే రిపోర్టులతో దేశమంతా ఎన్నికల వేడి రాజుకుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఉత్కంఠ మొదలైంది. టీడీపీ, టీఆర్ఎస్ లు అతి పెద్ద పరీక్షను ఎదుర్కోబోతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని అధికార వైసీపీకి కూడా ఈ ఎన్నికలు పరీక్ష పెడుతున్నాయి. పవన్ కల్యాణ్ జనసేన భవిష్యత్‌ని తేల్చే ఎన్నికలు ఇవి. అయితే గాలి ఎటువైపు వీస్తుందో ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే, తమ పరిస్థితికి అనుగుణంగా ఎ.పి లో పార్టీల ఎంఎల్ఎలు, ఎంపిలు అటూ ఇటూ మారుతున్నారు. ఇక తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ మనుగడకు వచ్చే లోక్‌సభ ఎన్నికలు పరీక్ష పెడుతున్నాయి. ఎన్నికల నాటికి ఆ పార్టీలో ఎంతమంది ఎమ్మెల్యేలు..సిట్టింగ్ ఎంపీలు ఉంటారో తెలియని పరిస్థితి.. ఇప్పటికైతే బిఆర్ఎస్ నుంచి ఒక ఎంపీ కాంగ్రెస్ గూటికి చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవడం రేవంత్‌కు అనివార్యం. కాబట్టి బీఆర్ఎస్‌ను ఎంత బలహీన పరిస్తే ఆయన పని అంత సులువు అవుతుంది. ఇక ఏపి లో చంద్రబాబు నాయుడుకు ఇది అతి పెద్ద పరీక్షా సమయం. మరోవైపు జగన్ అధికారాన్ని కాపాడుకునేందుకు పథక రచన చేస్తున్నారు. బాబు 'రా కదిలిరా' అంటే.. జగన్ 'సిద్ధం' అంటూ యుద్ధం ప్రకటిస్తున్నారు. చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్న పవన్ కళ్యాణ్ శాసనసభలోకి ప్రవేశించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. మరోవైపు, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హస్తం పార్టీని తిరిగి పట్టాలెక్కించే ప్రయత్నంలో ఉన్నారు. అందుకు వచ్చే ఎన్నికలు ఆమెకు మంచి అవకాశం. ఇప్పటికిప్పుడు సీట్లు గెలవకపోయినా కాంగ్రెస్ ఉనికిని ప్రదర్శిస్తే షర్మిల సక్సెస్ అయినట్టే. ఇక ఈ ఎన్నికల్లో బీజేపీ ఏ పార్టీ వైపు వెళ్లాలో ఆచి తూచి అడుగులు వేస్తోంది. నిన్నటి మొన్నటి వరకు వైసీపీకి 24 ఎంపీ సీట్లు ఖాయం అనే పరిస్థితి ఉంది. కానీ ఇప్పుడు టీడీపీ వైపు మొగ్గు చూపిస్తున్నాయి సర్వేలు. దాంతో బీజేపీ కూడా టీడీపీ తో పొత్తు పట్ల విముఖ ప్రదర్శించే పరిస్థితిలో లేదు. అంతేగాక బీజెపితో జట్టు కట్టడం కోసం చంద్రబాబు నాయుడు చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. 2018లో ఎన్నికల ముందు ప్రత్యేక హోదా బదులు ప్యాకేజీకి ఒప్పుకున్న చంద్రబాబు చివరలో బిజెపి నుంచి విడిపోవడం, ఎన్‌డిఎ నుంచి బయిటకు రావడం కేవలం ప్రజలను నమ్మించడానికేనని అందరికీ తెలుసు. అయినా టీడీపీ బాబు ఘోరంగా ఓడిపోయింది. ఎన్నికల తరువాత బిజెపిని ఏనాడూ విమర్శించలేదు. ఇక పవన్ కళ్యాణ్ కూడా ఇలాగే వ్యవహరించారు. మోడీ, అమిత్‌షాల పట్ల అనుక్షణం విధేయత ప్రకటిస్తూ వచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి జగన్ తనపై ఉన్న కేసుల రీత్యా మోడీకి వంత పాడటం మినహా చేసేదేమీ లేదు. మోడీ సర్కార్‌కు పూర్తి మెజార్టీ వుండటంతో జగన్‌కు ఈ పరిస్థితి వచ్చింది. ఏదేమైనా ఏపీ లోని మూడు ప్రాంతీయ పార్టీలూ తమ ప్రయోజనాల కోసం మోడీ జపం చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను ఘోరంగా దెబ్బతీస్తున్నారనేది ప్రజలకు తెలియంది కాదు. నిజానికి బీజేపీ గత ఎన్నికల్లో 0.96 శాతం అంటే ఒక శాతం కన్నా తక్కువ ఓట్లు వచ్చాయి. అలాంటి బిజెపితో పొత్తు ఎందుకంటే అది కేంద్రంలో అధికారంలో ఉండటమే. ఎవరెటు పోయినా బీజేపీకి తన ప్రయోజనాలే ముఖ్యం. మరి కొద్ది రోజుల్లో కమలం పార్టీ తన వైఖరిని స్పష్టం చేయవచ్చు. అప్పుడు కానీ ఏపీ రాజకీయాలు మరింత రంజుగా మారతాయి. తెలంగాణలోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య బీజేపీ తన లాభాన్ని వెతుక్కుంటోంది. బీఆర్ఎస్ ఇప్పుడు బీజేపీని పల్లెత్తు మాట అనటంలేదు. కేవలం కాంగ్రెస్ పార్టీనే లక్ష్యంగా చేసుకుంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి బిఆర్ఎస్ నే టార్గెట్ చేశారు. ముందు బీఆర్ఎస్‌ని బలహీన పరచి ..ఎన్నికల నాటికి బీజేపీపై దాడిని తీవ్రం చేయాలనేది కాంగ్రెస్ ఎత్తుగడగా కనిపిస్తోంది.

## టీడీపీ హామీలు చైనా ప్రొడక్ట్స్ లాంటివి

- వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ, రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఓటర్లను ఆకర్షించడానికి అనేక హామీలను గుప్పించింది.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో టీడీపీకి విశ్వసనీయత లేదని వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు. టీడీపీ హామీలను చవకైన చైనా ఉత్పత్తులతో పోలుస్తూ సెటైర్లు వేశారు."కత్తిపోట్లు, అబద్ధాల చరిత్ర, అవకాశవాదం, అధికారాన్ని హైజాక్ చేయడానికి రాజీపడటం తప్ప భవిష్యత్తులోటీడీపీఏమి చేయలేదు. టీడీపీ హామీలు కంటే చౌకైన చైనా ప్రొడక్ట్స్ మేలు. ఒకసారి కొనుగోలు చేసిన తర్వాత నష్టపోవాల్సిందే. ఏపీని మోసం చేయడం మానేయండి," అని ఆయన టీడీపీ నేతలనుద్దేశించి అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలను విస్మరించడం చంద్రబాబు నాయుడు లక్షణం అన్నారు.రెండ్రోజుల క్రితం శ్రీకాకుళంలో శంఖారావం బహిరంగ సభను ప్రారంభించిన సందర్భంగా నాయుడు తనయుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు సూపర్ 6 మేనిఫెస్టోను ప్రవేశపెట్టాడు. టీడీపీ హామీలలో ఏమున్నాయంటే.. 5 సంవత్సరాలలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడంతోపాటు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి, పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ. 15,000 అందించడం, అన్నదాత పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 మంజూరు చేయడం. ప్రతి మహిళ ఇంటికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ, 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు రూ.1500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. 1.5 లక్షల కోట్ల అంచనా వ్యయంతో చూస్తే అవి అవాస్తవికమని పేర్కొంటూ చంద్రబాబు నాయుడు హామీలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇప్పటికే ఎదురుదాడికి దిగారు. రూ.70 వేల కోట్లతో చేపట్టిన నవరత్నాలు పథకానికి కూడా నిధులివ్వడం సవాలేనని, నిధులు ఎక్కడి నుంచి తెస్తారని జగన్ ప్రశ్నించిన విషయం తెలిసిందే. అయితే ఏపీలో వైసీపీ పార్టీ మాత్రం పొత్తు లేకుండా బరిలో దిగుతుండగా, టీడీపీ మాత్రం అటు జనసేన, ఇటు బీజేపీతో పొత్తు పెట్టకొని ఎలగైనా అధికారంలోకి రావాలని గట్టి ప్రయత్నాలు చేస్తోంది. మరి ఏపీ ఓటర్లు ఎవరికి పట్టం కడుతారో మరి.

## వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుంది

- సి ఓటర్ సర్వే చంద్రబాబు చెంచా లాంటిది
- కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

కోవూరులో వైసీపీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుందని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. 'సి' ఓటర్ సర్వేలో మాత్రం చంద్రబాబు అధికారంలోకి వస్తారని చెబుతోందని తెలిపారు. సి ఓటర్ సర్వే చంద్రబాబు చెంచా లాంటిదని దుయ్యబట్టారు. నా సర్వే చెబుతున్నాను.. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే తమకు 117 సీట్లు వస్తాయని తెలిపారు. ఆ ముగ్గురు విడిపోతే 132 సీట్లు వైసీపీకి వస్తాయన్నారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. రాసి పెట్టుకోండి ఈ సమావేశంలో నేను చెప్పిందే జరుగుతుందని చెప్పారు. ఎన్ని శక్తులు ఒకటైనా సింహం సింగల్ గా వస్తుందని పేర్కొన్నారు. ఎంతమంది కలిసి వచ్చినా.. జగన్ వెంట్రుక కూడా పీకలేరని తెలిపారు.ఒక ఎమ్మెల్యేగా, ఒక మాజీ మంత్రిగా ఎప్పుడూ తాను వ్యవహరించలేదని అన్నారు. మనమందరూ వైసీపీ కుటుంబ సభ్యులం.. అందరి ఆశీర్వాదం తనకు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి ఎంపీ అభ్యర్థిగా ఎవరిని పెడతారో వారిని కూడా మనం ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ పేర్కొన్నారు.

## మాజీ మంత్రి అనిల్ మాటలు తగ్గించాలి

- ఎమ్మెల్సీ జంగా కీలక వ్యాఖ్యలు

**అమరావతి, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

మాజీ మంత్రి అనిల్ కుమార్ మాటలు తగ్గించాలని వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. సంపాదన కోసం పదవులు కోసం అర్రులు చాచే మనస్తత్వం తనది కాదన్నారు. అధికారం ఉన్నప్పుడు విర్రవీగే, భజనలు చేసే మనస్తత్వం తనకు లేదని తెలిపారు. అనిల్ తో ఎవరు మాట్లాడిస్తున్నారో తనకు తెలుసని చెప్పారు. 2014లో తనను ఎవరు ఓడించారో కూడా తెలుసని పేర్కొన్నారు. ఆ విషయాలు తెలియక అనిల్ అజ్ఞానంతో మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.తనకు ఎమ్మెల్సీ పదవి ఉంది.. శాసన మండలిలో ప్రభుత్వ విప్ పదవి ఉందని చెప్పారు. ఐనా తాను నిజాలే మాట్లాడుతానని.. జరుగుతున్న వాస్తవాలు ప్రజలకు చెప్పే తత్వం తనదని అన్నారు. బీసీలకు పదవి ఇవ్వలేదని తాను అనలేదు.. ఆ పదవులకు పవర్ లేదని చెప్తున్నానని పేర్కొన్నారు. బీసీ ప్రతినిధులకు వైసీపీలో గౌరవం లేదని ఆయన ఆరోపించారు. 1985 నుండి తాను రాజకీయాల్లో ఉన్నానని.. అనిల్ కుమార్ 2009లో రాజకీయాలు ప్రారంభించావని.. అది గుర్తు పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. అంతకుముందు.. అనిల్ కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వైసీపీలో బీసీలకు ప్రాధాన్యత లేదనడం సరికాదన్నారు. సీఎం జగన్ ద్వారా బాగా సంపాదించుకొని మళ్లీ ఆయనను విమర్శించడం ఫ్యాషన్ గా మారిందని ఫైర్ అయ్యారు. నాలుగున్నరేళ్లు జగన్ దేవుడిలా కనిపించారు.. జగన్ వల్లే పదవులు పొంది ఎదుగుతారు.. పార్టీని వీడేటప్పుడు మాత్రం అన్యాయంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వైసీపీ 2014లో జంగా కృష్ణమూర్తికి టికెట్ ఇచ్చింది.. అక్కడ ఓడిపోతే ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారు.. సీఎం జగన్ ఏమి చేయలేదో చెప్పాలి? అని జంగా కృష్ణమూర్తి నిలదీశారు.

## నల్ల యాలకులు చేసే మేలు..

నల్ల యాలకులు చేసే మేలు అంతా ఇంత కాదు?నల్ల యాలకులను తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ఇప్పుడు పూర్తిగా తెలుసుకుందాం. వీటిని తీసుకోవడం వల్ల స్త్రీల్లలో రొమ్ము క్యాన్సర్ , అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే శ్వాసకోశ సంబంధిత సమస్యలను తగ్గించడంలో కూడా నల్ల యాలకులు మనకు సహాయపడతాయి. బ్రాంకైటిస్, ఆస్థమా, దగ్గు వంటి శ్వాస సంబంధిత సమస్యలను తగ్గించడంలో నల్ల యాలకులు దోహదపడతాయి. ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలతో బాధపడేటప్పుడు వీటిని తీసుకోవడం వల్ల మచి ఫలితం ఉంటుంది.బీపీ అదుపులో ఉంటుంది. గుండె సంబంధిత సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. అలాగే నల్ల యాలకులను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అల్సర్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఆకలి పెరుగుతుంది. అంతేకాకుండా నల్ల యాలకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. చిగుళ్ల నుండి రక్తం కారడం, చిగుళ్ల వాపు వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే నల్ల యాలకులను తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.నల్ల యాలకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. నల్ల యాలకులను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లు, వాతావరణ మార్పుల కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. అలాగే వీటిని తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాలేయంలో ఉండే మలినాలు, విష పదార్థాలు పూర్తిగా డిటాక్స్ చేయబడతాయి. అలాగే నల్లయాలకులను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఇలా వీటిలో ఎన్నో ఔషధ గుణాలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి.

## తెలంగాణలో బదిలీల పర్వం

**40 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థాన చలనం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. తాజాగా 40 మంది మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారంలోగా బదిలీ చేసిన కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ 40 మంది మున్సిపల్ కమిషనర్లు బుధవారమే కొత్త కార్యాలయంలో బాధ్యతలు తీసుకోవాలి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదీల ప్రక్రియ కొనసాగుతోంది. చాలా శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం కలుగుతోంది. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖలోకి 395 మంది ఎంపీడీవోలను సర్కార్ వేరే చోటుకి పంపింది. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ భారీగా బదిలీలు జరిగాయి.మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ బదిలీలు జరుగుతున్నాయి. ఈసీ మార్గదర్శకాలతో ప్రభుత్వం 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు స్థాన చలనం కల్పించింది. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ సర్కార్ 40 మంది మున్సిపల్ కమిషర్లను బదిలీ చేసింది.రానున్న రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం జరిగే అవకాశాలున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ఎన్నికల విధులకు అనుబంధంగా ఉండే శాఖల్లోకి అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వస్తుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బదిలీల ప్రక్రియను మరింత వేగవంతం చేశారు.

## పంజాబ్-హర్యానా బోర్డర్‌లో యుద్ధ వాతావరణం

- దేశ రాజధానిలో మరోసారి కదంతొక్కిన రైతులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

దేశ రాజధానిలో రైతులు మరోసారి కదం తొక్కారు. కేంద్రం గతంలో ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చాలని కోరతూ ఢిల్లీ చలోకి పిలుపునిచ్చారు. మొదట డిమాండ్ల పరిష్కారానికి రెండు దఫాలుగా చర్చలు జరిపారు. కానీ, చర్చలు విఫలం కావడంతో భారీస్థాయిలో ఆందోళన చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల రైతులంతా.. ఢిల్లీకి ర్యాలీగా బయల్దేరగా.. పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు.ఉదయం 10 గంటలకు పంజాబ్ లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీకి బయల్దేరారు. రైతుల్ని అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళనను భగ్నం చేసేందుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో.. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో యుద్ధవాతావరణం కనిపిస్తోంది. రైతులను చెదరగొట్టేందుకు శంభు బోర్డర్ లో టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. ఢిల్లీ అంతటా 144 సెక్షన్ అమల్లో ఉంది. ఎర్రకోట వద్ద కూడా పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో భారీగా భద్రతా బలగాలు చేరుకున్నాయి. ఢిల్లీకి చేరుకునే అన్ని మార్గాల్లోనూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా.. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని విరమించుకోవాలని కోరుతూ కేంద్రం రైతుసంఘాల నేతలతో చండీగఢ్ లో నిన్న చర్చలు జరిపింది. అర్ధరాత్రి వరకూ జరిగిన ఈ చర్చలు విఫలమయ్యాయి. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండా.. రైతుల సంఘాల నేతలతో సమాలోచనలు జరిపారు.2020-21లో రైతుల ఆందోళనలు చేసిన రైతులపై కేసుల ఉపసంహారణకు సెంట్రల్ టీం అంగీకరించింది. అప్పటి ఆందోళనల్లో మరణించిన రైతుల కుటుంబాలకు ఇంకా ఎవరికైనా పరిహారం దక్కకపోతే వారికీ పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కానీ, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతు నాయకులు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ విషయంలో రైతుల సంఘాల నేతలకు, కేంద్ర బృందానికి ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో.. చలో ఢిల్లీ యథాతథంగా కొనసాగుతుందని రైతు నాయకులు తేల్చి చెప్పారు. రైతుల ఆందోళనలు భగ్నం చేసేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించారు. దేశరాజధానిలో సోమవారం నుంచే 144 సెక్షన్ అమలులోకి వచ్చింది. నగరంలో ట్రాక్టర్లను అనుమతించేదే లేదని తేల్చి చెప్పారు. తుపాకులు, మండే స్వభావం ఉన్న పదార్థాలు, ఇటుకలు, రాళ్లు, పెట్రోల్ వంటి వాటిని ఎవరూ తీసుకుని రాకూడదని స్పష్టం చేశారు. ఇక.. లౌడ్ స్పీకర్ల వాడకంపైనా ఈ ఆంక్షలు విధించారు. ఇప్పటికే బారీ కేడ్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా ఎవరినీ ఢిల్లీలోకి అనుతించడం లేదు. ఢిల్లీ హర్యానా సరిహద్దులను మూసివేశారు.రహదారిపై ఇసుక సంచులు, ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలను అడ్డుగా పెట్టారు. హర్యానా పోలీసులు టియర్ గ్యాస్ మాక్ డ్రిల్‌ను కండక్ట్ చేశారు. డ్రోన్ల సాయంతో టియర్ గ్యాస్ ప్రయోగించారు. పలు ప్రాంతాల్లో డ్రోన్లతో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ వైపుగా వెళ్తున్న ఎక్కడిక్కడ పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. కర్ణాటక నుంచి వెళు_న్న 100 మంది రైతులను భోపాల్‌లో రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని నిఘావర్గాలు అనుమానిస్తున్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి కనీసం 20 వేలమంది రైతులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆందోళనలు ఎలా చేపట్టాలనే దానిపై రైతుల సంఘాలు రిహార్సల్స్ కూడా నిర్వహించారు. పంజాబ్‌లో 30 సార్లు, హరియాణాలో 10 సార్లు రిహార్సల్స్ జరిగాయని నిఘా వర్గాలకు సమాచారం ఉంది. 2000 వేల ట్రాక్టర్లతో ఢిల్లీని చుట్టు ముట్టాలని రైతులు ప్లాన్ చేశారు. అయితే, ఆంక్షల సుడిగుండాన్ని దాటుకొని ఆందోళనలు కొనసాగిస్తారా? లేదా అని ఉత్కంఠ నెలకొంది.

# 700మంది పోలీసులతో భారీ బందోబస్తు





- ఈ నెల 15వ తేదీన సీఎం వై. ఎస్ జగన్ కర్నూలుకు రాక
- కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయరావు, జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్

**కర్నూలు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**

ఈ నెల 15వతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి కర్నూలు రాక సందర్భంగా భద్రత పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయరావు, జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహాహమునకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరు అవుతున్నందున కర్నూలు బళ్ళారి రోడ్డులోని కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ పరిసరాలను, ఓర్వకల్లు ఏయిర్ పోర్టులో భద్రతా పరంగా పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీ ఒకరు , 4గురు డిఎస్పీలు, 16 మంది సిఐలు, 17 మంది ఎస్సైలు, 63 మంది ఎఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు, 130 మంది కానిస్టేబుళ్ళు , 18 మంది మహిళా పోలీసులు, 70 మంది హెూంగార్డులు, ఇతర జిల్లాల నుండి అడిషనల్ ఎస్పీ ఒకరు, 5 మంది డిఎస్పీలు, 9 మంది సిఐలు, 30 మంది ఎస్సైలు, 50 మంది ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళు, 110 మంది కానిస్టేబుళ్ళు, 18 మంది మహిళా పోలీసులు, 50 మంది హెూంగారులు , 3 స్పెషల్ పార్టీలు, 97 మంది ఎఆర్ పోలీసులు బందోబస్తు విధులలో పాల్గొంటారు. హెలిప్యాడ్ , వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి వచ్చే ముఖ్యమైన రహదారులను, రూట్ బందోబస్తులను పరిశీలించారు. పోలీసు అధికారులకు సిబ్బందికి తగిన సూచనలు, సలహాలను చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయ శేఖర్, ట్రైనీ డిఎస్పీ భావన, సిఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాస రెడ్డి, శంకరయ్య మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హాకీ ఛాంపియన్ కడప బాలుర జట్టు

- కర్నూలుకు నాలుగవ స్థానం
- ముగిసిన రాష్ట్రస్థాయి హాకీ ఛాంపియన్ షిప్



**కర్నూలు, ఫిబ్రవరి 12 స్పోర్ట్స్ (శ్రీచక్ర) :**

సోమవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఫైనల్లో కడప జట్టు 2-1 గోల్స్ తో అనకాపల్లి జిల్లాపై నెగ్గి ఛాంపియన్షిప్ సాధించింది కాగా రన్నర్ గా అనకాపల్లి నిలిచింది. పశ్చిమగోదావరికి మూడవ స్థానం కర్నూలుకు నాలుగో స్థానం దక్కింది. ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి. శంకర్ శర్మ, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు బి. రామాంజనేయులు కలిసి విజేతలకు ట్రోఫీలు పతకాలు, ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. డాక్టర్ బి శంకర్ శర్మ మాట్లాడుతూ ఓటమితోనే గెలుపు సాధ్యమవుతుందన్నారు. క్షణికావేశంతో ఈ మధ్యకాలంలో చిన్న పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రీడాకారులు శరీర సౌష్టం ఆరోగ్యంతో పాటు అటువంటి క్షణికావేశాల గురికాకుండా క్రీడా స్ఫూర్తిని చాటి పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హాకీకరణం కార్యదర్శి దాసరి సుధీర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, హాకీ ఆంధ్ర ప్రతినిధి థామస్ పీటర్, ఎక్సైజ్ శాఖ మేనేజర్ విశ్వమోహన రెడ్డి, వినోద్ జోషి, క్రీడా సంఘ ప్రతినిధులు శ్రీనివాసులు, గంగాధర్ లతోపాటు సీనియర్ క్రీడాకారులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**



పెద్దకడుబూరు మండల పరిధిలోని గంగులపాడు గ్రామానికి చెందిన గాదిలింగప్ప (42) టీడీపీ కార్యకర్త అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతుడు గతంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కొన్ని రోజుల తర్వాత కోలుకున్నాడని, అయితే అనారోగ్యం తిరగబడడంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించడంతో కోలుకోలేక మృతి చెందారని బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి గాదిలింగప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మట్టి ఖర్చులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు, ఫిబ్రవరి 13(శ్రీచక్ర):**

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ గారి ఛాంబర్ లో జర్నలిస్ట్ ల ఇంటి స్థలాల మంజూరు కు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జివో నెం.535 లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు మంజూరు కు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు..5 సంవత్సరాల అనుభవం కలిగిన 368 మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టుల జాబితా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా వచ్చిందని, ఈ జాబితాను మండల వారీగా విభజించి తహసీల్దార్ లకు పంపించి వెరిఫికేషన్ చేయించడం జరిగిందన్నారు.. దరఖాస్తు చేసుకున్న విలేకరులు కోరుకున్న విధంగా ఆయా మండలాల్లో, డివిజన్ కేంద్రాల్లో, కర్నూలు నగరం లో ఇళ్ళ స్థలాల కోసం భూములను గుర్తించడం జరిగిందన్నారు. జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం కు సంబంధించిన కమిటీ సభ్యులు ఆ స్థలాలను పరిశీలించాలని కలెక్టర్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి కి సూచించారు. కర్నూలు నగరానికి సంబంధించి రెండు చోట్ల భూమిని గుర్తించడం జరిగిందని, తహశీల్దార్ల తో కలిసి వెంటనే ఆ భూములను పరిశీలించి తమ అభిప్రాయం చెప్పాలని కలెక్టర్ తెలిపారు .. గురువారం సాయంత్రం పరిశీలిస్తామని కమిటీ సభ్యులు నాగిరెడ్డి తెలిపారు.. అనర్హులుగా గుర్తించిన జర్నలిస్టులు వెరిఫికేషన్ కు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే డి ఆర్ ఓ లేదా సంబంధిత తహసీల్దార్ కు తెలియచేయవచ్చని కలెక్టర్ సూచించారు... అదే విధంగా నంద్యాల జిల్లాకు సంబంధించిన 15 మంది విలేకరులు కర్నూలు జిల్లాలో పని చేస్తున్నామని, కర్నూలు నగరంలో స్థలం కావాలని కోరియున్నారని, ఆ జాబితాను నంద్యాల డిఆర్ఓ కి పంపించి వెరిఫై చేయించి, అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదనరావు, సమాచార శాఖ డిడి జయమ్మ, కమిటీ మెంబర్ నాగిరెడ్డి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, కల్లూరు,కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్ తహసీల్దార్లు మునివేలు, రామాంజులు నాయక్, మోహన్ కుమార్ పాల్గొన్నారు.

## పచ్చి అరటి పండుతో సులువుగా బరువు తగ్గండి..!

పచ్చి అరటిపండులో అధిక పోషక విలువలు ఉంటాయని ఆహార నిపుణులు అంటున్నారు. దీనిలో విటమిన్ 6, మెగ్నీషియం, ఫాస్ఫరస్ ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి.ఈ పచ్చి అరటి పండు తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు ఎంటో తెలుసుకుందాం. ప్రతి రోజు పచ్చి అరటిపండు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిలో శరీరానికి కావాల్సిన షోషకాలు లభిస్తాయి.. పచ్చి అరటిపండులో అధిక పీచు పదార్థం ఉంటుంది. దీని వల్ల జీర్ణక్రియ వ్యవస్థ మెరుగుపడుతుంది. అంతేకాకుండా బ్లడె షుగర్ లెవల్స్ను కూడా అదుపులో ఉంచుతుంది. అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారు రోజు పచ్చి అరటి పండు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఆకుపచ్చ అరటిపండ్లు గుండెకి సహాయపడే అనేక పోషకాలతో నిండి ఉన్నాయి. ఇందులో ఉండే పొటాషియం ఆరోగ్యకరమైన రక్తపోటు సంఖ్యలను నిర్వహించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా యాంటీఆక్సిడెంట్లు మీ శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడంలో, ఆక్సీకరణ నష్టాన్ని నిరోధించడంలో సహాయపడతాయి. అరటి పండులో షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల సులువుగా బరువు పెరుగుతారు.

## కర్నూలు ప్రజలకు అవినీతి లేని పాలన అందిస్తా

- టిడిపి ఇంచార్జి టి.జి భరత్

**కర్నూలు, ఫిబ్రవరి 12(శ్రీచక్ర):**



కర్నూల్లో అవినీతి లేని పాలన అందిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. మంగళవారం కర్నూలు నగర శివారులోని అశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆయన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. యువత కలలు సాకారం కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. విజన్ ఉన్న చంద్రబాబు నాయకత్వంలో కర్నూలుకు ఒక విజన్ పెట్టుకొని తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తాను గెలిచిన తర్వాత కర్నూలుకు తీసుకొచ్చే పరిశ్రమల వల్ల భవిష్యత్తు తరాలు మొత్తం లబ్ది చెందుతాయన్నారు. కర్నూలు శివారులో ఉన్న ఇండస్ట్రియల్ హబ్‌లో ఎన్నో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కియా పరిశ్రమ అనంతపురం రూపురేఖలు మార్చేసిందన్నారు. యువత ఆలోచించి వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. యువతీ, యువకులు సబ్జెక్ట్‌తో పాటు ఇతర విభాగాలపై కూడా పట్టు సాధిస్తే ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని జీవితంలో రాణించగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## దళితులే తెలుగుదేశాన్ని గెలిపిస్తారు


- దళిత చైతన్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన టి.జి భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన అర్షద్

**కర్నూలు, ఫిబ్రవరి 13(శ్రీచక్ర):**




రాష్ట్రంలోని దళితులందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని పాత బస్టాండులో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి దళిత జేఏసీ ఛైర్మన్ బొల్లెద్దుల రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన దళిత చైతన్యం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన ఇంచార్జి అర్షద్, పాల్గొన్నారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ ప్రజలను కలిసి దళిత చైతన్యం కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో లేదన్నారు. నిజమైన అంబేద్కర్ రాజ్యాంగం అమలవ్వాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కర్నూల్లో తాను గెలిచిన వెంటనే నిజమైన రాజ్యాంగం నడిచేలా చేస్తానన్నారు. ఈ ప్రభుత్వం దళితుల ఓట్లతో ఏర్పడినప్పటికీ.. ఈ ఐదేళ్లలో దళితులకు ఎంతో నష్టం జరిగిందని తెలిపారు. అందుకే తెలుగుదేశం పార్టీకి దళితులందరూ మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. కర్నూల్లో తమ పార్టీ నేతలు జేఏసీగా ఏర్పడి దళిత చైతన్యం కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారని చెప్పారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎం జగన్ దళితుల ద్రోహి అన్నారు. దళితులకు మేలు చేసింది ఒక్క చంద్రబాబు నాయుడే అన్నారు. కర్నూల్లో కుల, మతాలకు అతీతంగా సేవ చేసే వ్యక్తి టి.జి భర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన్ను తప్పకుండా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ సభ్యులు దేవా, గున్నామార్క్, సుంకన్న, పామన్న, తిమ్మోజీ, పోతురాజు రవి, నాగన్న, పాల్‌రాజ్, శ్రీనివాసులు, ఆర్య శంకర్, మాధవస్వామి, చిన్నమ్మి, శారదమ్మ, ఏసన్న, రాజ్ కుమార్, మోహన్, ఈశ్వర్, పెంచలయ్య, ప్రసాద రావ్, మధుబాబు, ఆనంద రావు, లక్ష్మినారాయణ, మల్లికార్జున బాబు, సురేష్, మణిబాబు, రామాంజనేయులు, బాను, రామయ్య, అఖిల్, కిరణ్, సురేంద్ర, మణి ప్రకాష్, జూటూరు రవి, తదితర ముఖ్య నాయకులు, జనసేన నాయకులు, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబును మంగళవారం ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. తహసీల్దార్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్ తో మాట్లాడారు. కార్యాలయ పౌర సేవ ప్రకారం వివిధ పనుల అవసర నిమిత్తం కార్యాలయంకు దరఖాస్తు చేసుకున్న క్యాస్ట్, ఇన్ కమ్ మరియు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్యాలయానికి పాసుపుస్తకాలు ముటేషన్ నిమిత్తం వచ్చే ఫారం 6(1) ను, క్షుణ్ణంగా పరిశీలించి ఆస్తిని అమ్మిన వారిని కొన్నవారిని పిలిపించి మాట్లాడి ఇరువురి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ముటేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త ఓటర్లు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వయోజనులందరికీ ఓటుహక్కు కల్పించాలని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో వయోజనులందరు ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా చట్టపరమైన పనులు త్వరితగతిన ప్రజలకు చేసి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న పనులను ఎలాంటి కాలయాపన చేయకుండా చేసి పెడతామని, పారదర్శకత జవాబుదరితనంతో వ్యవహరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

# జోరుగా బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం!





**పాణ్యం నియోజకవర్గం, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

ఓర్వకల్లు మండలం హుస్సేనపురం గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగ గ్రామం లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి,టీడీపీ శ్రేణులు మరియు హుసేనాపురం గ్రామస్తులు చరితమ్మకు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేయబోతున్న సంక్షేమ అభివృద్ధి పతకాలు గురించి వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని గ్రామం లో ప్రజలకు తెలియచేస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గౌరు వెంకట రెడ్డి మరియు టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మల్లెల జ్యోతి, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి,పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, పాణ్య%శీ% వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, పాణ్య%శీ% తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,మండల నాయకులు లక్ష్మీ కాంత రెడ్డి, పాలకోలను సుధాకర్ రెడ్డి,ఎంపీటీసీ బిసమ్ పాల్గొన్నారు.

## దేశ సర్వతోముఖాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- జాతీయ మహిళా దినోత్సవము సందర్బంగా మహిళా మణులకు సన్మానం
- కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష



**కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

స్వాతంత్రం నాటి నుండి నేటి వరకు దేశ సర్వతోముఖాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష వ్యాఖ్యనించారు. మంగళవారం స్థానిక బిర్లా కాంపౌండ్ లోని కర్నూలు ప్రగతి సమితి కార్యాలయంలో దేశ తొలి మహిళా గవర్నర్, కవికోకిల సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష మాట్లాడుతూ మన తెలుగింటి మహిళా సరోజినీ నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను గౌర్వవిస్తూ నేడు జాతీయ మహిళా దినోత్సవాన్ని కెపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మన దేశంలో జాతీయ మహిళా దినోత్సవం బదులు అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ విషయాన్నీ మహిళలు గమనించాలన్నారు. జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రాధాన్యతను పెంచే విధంగా మహిళలు ఈ దినోత్సవాన్ని జరుపుకునే విధంగా సంకల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశ మహిళలు ఇంట్లో ఒక గృహిణి, తల్లి యొక్క నైతిక బాధ్యతను నిర్వర్తిస్తూనే ఉద్యోగ రీత్యా సమాజంలో భూమి నుండి అంతరిక్షంతో పాటు అన్ని రంగాలలో తమ కర్తవ్యాలను నిర్వహిస్తూ సమాజాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన కర్నూలు ప్రాంత అభివృద్ధి కోసం వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న వీర మహిళలను గౌరవిస్తూ వారి సేవలకు గుర్తుగా నేడు కెపిఎస్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్నామన్నారు. ఇదే స్పూర్తితో భవిష్యత్తులో కెపిఎస్ తరపున కర్నూలు ప్రాంత అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ హెచ్. అక్తర్ బాను, డాక్టర్ స్మితా ప్రసాద్, న్యాయవాది నిర్మలమ్మ, తులసమ్మ, యశోదమ్మ, రేణుకమ్మ ను కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష శాలువా, పూల బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కె.పి.ఎస్. ప్రతినిధులు శ్రీనివాసులు, హరినాథ్ గౌడ్, భార్గవ్, ప్రేమ్, నరేష్, రామాంజినేయులు, ఖైసర్ పాల్గొన్నారు.

## 15న మైదుకూరు నియోజకవర్గ వైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభ

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13(శ్రీచక్ర) :**

15న మైదుకూరు నియోజకవర్గ వైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపి వై.యస్. అవినాష్ రెడ్డిమ మైదుకూరు శాసనసభ్యులు యస్. రఘురామిరెడ్డి సహకారంతో ప్రభుత్వం వారు దేవాదాయశాఖ నుండి సిజిఎఫ్ నిధుల ద్వారా మరియు ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ ఆర్థిక సహాయ సహకారములతో దాదాపు 2 కోట్ల రూపాయలతో అంచనాతో మైదుకూరు నియోజకవర్గం, బ్రహ్మంగారిమఠం మండలం, రేకలకుంట గ్రామంలో వెలసిన "శ్రీశ్రీశ్రీ రాణిబావి గంగమ్మ తల్లి దేవస్థానం" ఆలయ పునర్నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమము, అనంతరం ఆలయ ప్రాంగణం నందు "మైదుకూరు నియోజకవర్గ వైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభ" ఫిబ్రవరి 15వ తేదీ, గురువారం నిర్వహించబడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ వై.యస్. అవినాష్ రెడ్డి, డిప్యూటీ సి.ఎం. అంజాద్ బాషా, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ సురేష్ బాబు, మైదుకూరు శాసనసభ్యులు యస్. రఘురామిరెడ్డి, మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త యస్. నాగిరెడ్డి, వైయస్ఆర్ జిల్లా లోని వైసీపీ ముఖ్య నాయకులు, యాదవ ప్రముఖులు పాల్గొంటున్నారని వివరించారు. కావున మైదుకూరు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి యాదవ సోదరులు గురువారం, ఉదయం 09.00 గంటలకు మైదుకూరు నియోజకవర్గం, బ్రహ్మంగారిమఠం మండలం, రేకలకుంట గ్రామంలో ఘనంగా నిర్వహించబోతున్న "శ్రీశ్రీశ్రీ రాణిబావి గంగమ్మ తల్లి దేవస్థానం" ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమము మరియు "మైదుకూరు నియోజకవర్గ వైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభ" కు భారీ ఎత్తున తరలివచ్చి, మా ఆతిథ్యాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



## ఫెయిల్యూర్ సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు

**కౌతాళం, ఫిబ్రవరి 13(శ్రీచక్ర):**



సిఎం చెపుతున్న 99 శాతం హామీల అమలు అనేది అతి పెద్ద బూటకం జగన్ రెడ్డి ఎన్నికల హామీల మోసాలను ఎండగడుతూ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడారు. అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను వంచిస్తున్న జగన్ కు ప్రజాకోర్టులో శిక్ష పడడం ఖాయం అని, అతి పెద్ద ఫెయిల్యూర్ సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని టీడీపీ మంత్రాలయం నాయకుడు రాఘవేంద్ర రెడ్డి విమర్శించారు. ఎన్నికల ముందు ఊరూరా తిరిగి అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ నేడు ప్రజలను నిట్టనిలువునా మోసం చేశాడని దుయ్యబట్టారు.తన నివాసంలో జగన్ నెరవేర్చని హామీలపై మేనిఫెస్టో, పాదయాత్రలో మొత్తం 730 హామీల్లో 21 శాతం కూడా అమలు చేయకుండా 99 శాతం అమలు చేశానంటూ ప్రజల్ని వంచిస్తున్నాడని అన్నారు. మోస పూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తున్న జగన్ కు మరో రెండు నెలల్లో ప్రజాకోర్టులో శిక్ష తప్పదని రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఇసుక మాఫియాకు అడ్డుఅదుపు లేదు, విద్యుత్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చి మాట తప్పి మడమ తిప్పి రూ.64 వేల కోట్ల భారం మోపాడు. మద్య నిషేధం హామీని అటకెక్కించి మద్యం అమ్మకాలపై ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పులు తెచ్చాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ హామీ గాలికొదిలేశాడు. నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు, ఛార్జీలతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడు . పెట్రోల్ డీజిల్ ధరలపై మాట తప్పి....జనం జేబులు కొల్లగొడుతున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు హామీపై మాట తప్పాడు. తెలియక హామీ ఇచ్చానంటూ తప్పించుకున్నాడు. మెడలు వంచైనా ప్రత్యేక హోదా సాధిస్తానన్న హామీపై మాటే మాట్లాడడం లేదు. జలయజ్ఞం అంటూ ఆర్భాటంగా ప్రకటించి, ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ హామీ ఏమైందో తెలీదు. సొంత జిల్లాలో ఏర్పాటు చేస్తానన్న స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై నాలుక మడతేశాడు. పోలీసులకు వీక్లీ ఆఫ్ హామీ గాలికొదిలేశాడు.ఇలా ఒక్కటని కాదు..తాను ఇచ్చిన ఏ హామీనీ జగన్ అమలు చేయలేదు ?" అని ఎన్.రాఘవేంద్ర రెడ్డి దుయ్యబట్టారు.

## నోటిపూతను ఇలా తగ్గించుకోవచ్చు?

చాలా మందిని కూడా నోటి పూత నోటి పుండ్లు సమస్యలు చాలా ఇబ్బంది పెడుతూ ఉంటాయి.ఇక వీటి కారణంగా మనం సరిగ్గా ఆహారాన్ని కూడా తినలేము. ఈ నోటి పూత కారణంగా ఆహారం తినే సమయంలో విపరీతమైన నొప్పి కలుగుతుంది. నోటిపూత ఉంటే అసలు కారం, మసాలా ఉండే పదార్థాలను తినలేము. కనీసం నీళు కూడా విపరీతమైన ఇబ్బంది కలుగుతుంది. సాధారణంగా నోటిపూత దానంతట అదే తగ్గుతుంది. కొందరు ఆయింట్ మెంట్ లను వాడుతూ ఉంటారు. ఆయింట్ మెంట్ లతో పాటు కొన్ని రకాల చిట్కాలను వాడడం వల్ల నోటిపూత, నోటిలో పుండ్ల సమస్య నుండి చాలా త్వరగా ఉపశమనం కలుగుతుంది. నోటిపూత తీవ్రతను తగ్గించే టిప్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.నోటిపూత, నోటిలో పుండ్లు, నోటి అల్సర్ వంటి సమస్యలతో బాధపడే వారు ఉప్పు, కారం, మసాలాలు తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. చప్పటి ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. అలాగే మింగడానికి వీలుగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. అదే విధంగా నీటిని ఎక్కువగా తాగాలి.బేకింగ్ సోడా కూడా మనకు ఎంతగానో సహాయపడుతుంది. బేకింగ్ సోడాలో నీటిని కలిపి పేస్ట్ లాగా చేసుకోవాలి. తరువాత ఈ పేస్ట్ ను నోట్లో అల్సర్లపై రాసి రెండు నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల నోటిపూత త్వరగా తగ్గుతుంది. అలాగే నోటి పుండ్లపై దూదితో లవంగం నూనెను రాయాలి. ఇలా రాయడం వల్ల నొప్పి తగ్గుతుంది. అలాగే ఆ భాగంలో ఉండే ఇన్ఫెక్షన్ కూడా తగ్గుతుంది.నోటిపూతతో బాధపడే వారు కొబ్బరి నూనెను వాడడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. కొబ్బరి నూనెలో యాంటీ మైక్రో బయాల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి పుండ్లను తగ్గించడంలో సహాయపడతాయి.

## కౌతాళం మండలం ఏరిగేరి గ్రామంలో 2006 లో లబ్ధి పొందిన వారికే స్థలాలు కేటాయించాలి





**కౌతాళం, ఫిబ్రవరి 13(శ్రీచక్ర):**

రోడ్డు వైపు వున్న స్థలాలు మీ బంధువులకు కేటాయించి ఎక్కువ స్థలం అక్రమంగా ఎక్కువ ఆక్రమించుకుంటే వదిలే ప్రసక్తే లేదు. మూడు సార్లు గెలిచిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అభివృద్ధి చేయడం లో పూర్తిగా విఫలం కౌతాళం మండలం ఏరిగేరి గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి మంత్రాలయంలో మూడుసార్లు గెలిచాను అని గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు కౌతాళం మండలం ఏరిగేరి గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఏరిగేరి గ్రామంలో అప్పటి ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి 2006 లో పేద ప్రజలకు పట్టాలు పంపిణీ చేస్తే ఇప్పుడున్న ఆయన సోదరుడు మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే పాలనాగిరెడ్డి ఈ స్థలం మాది మా బంధువులధి అని వైసిపి నాయకులు అక్రమంగా ఆక్రమించుకొని అమ్ముకోవాలని చూస్తే మా తెలుగుదేశం పార్టీ నాయకులు నేను పోరాటం చేసి ప్రజలు తిరగబడ్డారని తెలుసుకొని ఇప్పుడు అదే పట్టాలను తమ బంధువులకి ఇవ్వడమే కాకుండా రోడ్డు వైపుల ఉన్న ఎక్కువ స్థలాన్ని బంధువులకు పంచిపెట్టడం ఇది సరైన పద్ధతి కాదు అని అది ప్రజల స్థలాలు ప్రజలకే చెందాలని రానున్న రోజుల్లో మరింత పోరాటం చేసి ఎవరైతే అక్రమంగా ఎక్కువ ఆక్రమించుకున్నారు ఎవరైతే పట్టాలు ఎక్కువ తీసుకున్నారు వాటిని తిరిగి ప్రజలకే అందజేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఏరిగేరి గ్రామంలో ప్రజలకు అండగా ఉంటాం అని నేను కచ్చితంగా ఎమ్మెల్యే అవుతాను మీకు పక్క ఇండ్లు కట్టిస్తాం అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చేన్నబసప్ప ధని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, మైనార్టీ నియోజకవర్గం అధ్యక్షులు టిప్పు సుల్తాన్,టి యన్ యస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, డాక్టర్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్,మైనార్టీ జిల్లా కార్యదర్శి రెహ్మాన్, బిసి సాధికార సభ్యులు సిద్ధు,ఏరిగేరి బసవరాజు,ఐ టిడిపి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మంజునాథ్ ధని, ఉమేష్,యస్ సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఏరిగేరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబం





**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

ప్రముఖ పుణ్య క్షేత్రం అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, వైసీపీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకు సంబంధించి ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా 15వ తేదీన ప్రచారం ప్రారంభించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నిర్ణయించిన నేపథ్యంలో దిగువ, ఎగువ అహోబిలంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని కుటుంబసమేతంగా దర్శించుకొని ఆ భగవంతుని ఆశీస్సులు పొందారు. ఆలయ మర్యాదలతో పండితులు ఆయనను కుటుంబ సమేతంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, పలువురు ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ కోసం..నువ్వా ? నేనా ?

- **టికెట్ కేటాయింపు పై టీడీపీ అధిష్టానం కసరత్తు**
- **టిడిపి పార్టీ నాయకుల అభిప్రాయ సేకరణ**
- **వ్యక్తి ముఖ్యం కాదు పార్టీ బతకాలి అంటూ చంద్రబాబుకు మొర**





**చింతూరు, ఫిబ్రవరి 13(శ్రీచక్ర):**

రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ కేటాయింపు పై టిడిపి అధిష్టానం మల్లగుల్లాలు పడుతుంది.టిడిపిలో ఉన్న ఆధిపత్య,వర్గ పోరుతో టికెట్ కేటాయింపులో అధిష్టానం ఆచీతూచి అడుగులు వేస్తుందని తెలుస్తుంది.ఇందులో భాగంగా ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా, అలాగే 11 మండలాలకు సంబంధించిన టిడిపి ముఖ్య నేతలను విజయవాడ పిలిపించుకొని వారి అభిప్రాయాలను సైతం టీడీపీ అధిష్టానం సేకరించింది.రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ కోసం టిడిపి నాయకులు పైరవీలు ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది.దీంతో రంపచోడవరం టిడిపి టికెట్ కేటాయింపులో నువ్వా ?నేనా? అన్న చందంగా తయారయింది.టిడిపి టికెట్ కోసం ఆశావహుల సంఖ్య సైతం ఎక్కువగా ఉంది.రంపచోడవరం ముఖ్య నేతలను టిడిపి అధిష్టానం విజయవాడ పిలిపించుకొని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని నియమించుకుందాం అని అడుగగా ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు ముందుకొచ్చిన ఏ ఒక్కరికి పూర్తి మద్దతు రాలేదని తెలుస్తుంది.ఎమ్మెల్యే అభ్యర్థుల పై భిన్నాభిప్రాయాలు వెల్లడైనట్లు తెలుస్తుంది.రంపచోడవరం ఎమ్మెల్యేగా మూడుసార్లు వరుసగా ప్రాతినిధ్యం వహించిన సీతంశెట్టి.వెంకటేశ్వర్లు,అలాగే ఒకసారి ఎమ్మెల్యేగా చేసిన చిన్నం.బాబురమేష్,గత ఎన్నికల్లో టిడిపి తరఫున పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే వంతల.రాజేశ్వరి, మిరియాల.శిరీష దేవి లు ఎమ్మెల్యే సీటు కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.అలాగే కొంతమంది టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడుని కలిసి వ్యక్తి ముఖ్యం కాదు రంపచోడవరం లో పార్టీ బతకాలి అని వేడుకున్నట్లు తెలిసింది.దీంతో టిడిపి అధిష్టానానికి రంపచోడవరం టికెట్ కేటాయింపు తలనొప్పిగా తయారైంది.ఒకరు ఇద్దరు పోటీ పడితే,ఎవరికో ఒకరికి టికెట్ కేటాయించవచ్చు.కాని ఇంత ఎక్కువ సంఖ్యలో పోటీ చేస్తామంటూ అభ్యర్థులు ముందుకు వస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని పలువురు టిడిపి నాయకులు అంటున్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి నిర్ణయం పై క్షేత్రస్థాయిలో చర్చలు,అభిప్రాయ సేకరణ చేసి మెరిట్ వచ్చిన వారిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తామని చంద్రబాబు నాయుడు టిడిపి నాయకులకు హామి ఇవ్వడం జరిగింది.ఇదే కాకుండా ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే ఆర్థిక అంశం కూడా చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది.ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమైన అభ్యర్థులు ఆర్థికంగా మా బలం ఇది అని నిరూపించుకునే పనిలో కూడా పడినట్టు తెలుస్తుంది.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆర్థికంగా అండదండలు అందించే వ్యక్తుల సైతం ఎమ్మెల్యేగా మేము చెప్పిన అభ్యర్థికి సీటు ఇస్తే మా పూర్తీ సహాయ సహకారాలు అందిస్తామని టిడిపి అధిష్టానానికి తెలిపినట్టు తెలుస్తుంది.అసెంబ్లీ ఎన్నికలకు మరి కొద్ది రోజులు మాత్రమే సమయం ఉంది.అధికార వైసిపి రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా ధనలక్ష్మి పేరు ప్రకటించినట్టు తెలుస్తుంది.టిడిపి లో ఆధిపత్య పోరు,వర్గ పోరు ఉండడంతో ఎమ్మెల్యే అభ్యర్థిని టిడిపి అధిష్టానం ఇంకా నిర్ణయించలేకపోయింది.రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం విస్తీర్ణంలో రాష్ట్రంలోనే పెద్ద నియోజకవర్గం.ఈ నియోజకవర్గంలో ప్రచారం చేయాలంటే చాలా సమయం పడుతుంది.ఆయా పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థిని త్వరగా నిర్ణయిస్తే గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేసుకునే సమయం ఉంటుంది.లేదంటే ఓడిపోయే అవకాశం కూడా ఎక్కువగా ఉందని పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు చెబుతున్నారు.

# కేరళలోతరహా చట్టం తేవాలి

**చీరాల, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**




కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్నికలకు ముందు దేశ ప్రజలకు చెప్పిందోకటి అధికారం చేజిక్కాక చేస్తుందోకటని బీజేపీ పెద్దలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. మంగళవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక, సంయుక్త కిసాన్ మోర్చాలు ఫిబ్రవరి 16న ఇచ్చిన దేశ వ్యాప్త కార్మిక సమ్మె,గ్రామీణ బంద్ ను జయప్రదం చెయ్యాలని విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి రైతుల రుణమాఫీ చెయ్యాలని అన్నారు. కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం దేశం మొత్తం అమలయ్యేలా చట్టం చెయ్యాలని,నాలుగు లేబర్ కోడ్లు రద్దు చెయ్యాలని అన్నారు. దేశంలోని అసంఘటిత కార్మికులకు,స్కీమ్ వర్కర్ల కు కనీస వేతనం 26000/-లు ఇవ్వాలని,ఆహార భద్రతా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని అన్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటికరణను నిలుపుదల చెయ్యాలని, రైతులప్రయోజనాలకనుగుణంగా సమగ్ర పంటల భీమాను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. అధికారంలోకి వచ్చేందుకు బిజెపి పెద్దలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని రూపొందిస్తామని అన్నారు.. ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్,పారిశ్రామిక సమ్మెను జయప్రదం చెయ్యాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శిబాసి పైడయ్య,చీరాల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిరుమల ప్రకాష్ బాబు,ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబురావు, డిహెచ్ పిఎస్ చీరాల కన్వీనర్ దుడ్డు జోసెఫ్,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంగంపాడులో మాక్ పోలింగ్..



**చింతూరు,ఫిబ్రవరి13(శ్రీచక్ర):**

రానున్న ఎన్నికల నేపథ్యంలో ఓటు వేసే విధానం మరియు ఓటు హక్కు విలువ పై వైరామవరం మండల తహశీల్దార్ నాగరాజు,డొంకరాయి ఎస్సై శివకుమార్ లు మంగళవారం మంగంపాడు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ముందుగా మంగంపాడులోని పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించడం జరిగింది.తదుపరి తహశీల్దార్ నాగరాజు,ఎస్సై శివకుమార్ లు గ్రామస్తులకు మాక్ పోలింగ్ నిర్వహించారు.ఓటు చాల విలువైనది అని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆదమరిస్తే అంతే సంగతి..



**చింతూరు,ఫిబ్రవరి13 (శ్రీచక్ర):**

గొడ్లగూడెం గ్రామం నుంచి గూడూరు,కొత్తపల్లి వైపు వెళ్లే రహదారి మధ్యలో ఉన్న కల్వర్టు వద్ద రహదారి కోతకు గురై పెద్ద గుంత ఏర్పడింది.ఈ రహదారి గుండా ప్రయాణించే వాహన దారులు ఆ గుంత వద్ద కాస్త ఆదమరిస్తే ప్రమాదం చోటుచేసుకుంటుంది.ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన నీటి ప్రవాహానికి ఈ కల్వర్టు వద్ద రోడ్ కోతకు గురై రహదారి పై పెద్దగుంత ఏర్పడింది.ఈ గుంత ప్రమాదకారిగా మారిన సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు చెబుతున్నారు.దీంతో గొడ్లగూడెం నుండి గూడూరు, కొత్తపల్లి పంచాయతీలోని గ్రామాల్లోకి వెళ్ళేటప్పుడు వాహనదారులు ఈ ప్రదేశం వద్ద జాగ్రత్తగా ప్రయాణించాలి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ గుంతను పూడ్చి, రహదారికి మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## పేదలకు అండగా ఉండి సహాయం చేస్తాం

- **లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ నానిబాబు**




**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండల పరిధిలో ఉన్న లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పసలపూడిలో ఉన్న రోగుల 40 కుటుంబాలకు కూరగాయలు, బియ్యం ఇతర నిత్యవసర కిరాణా సామాన్లు లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ తాతపూడి నానిబాబు పంపిణీ చేశారు పేదలకు సాయం చేయడానికి మా సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని మేము చేసే చిన్న సాయం ద్వారా రోగులు కొద్దిరోజులైనా సంతోషంగా ఉంటారని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేస్తున్నట్టు భవిష్యత్తులో ఇంకా చాలామందికి మా సంస్థ ద్వారా సాయం అందిస్తామని నాని బాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో నీటి కులాయ్ రిపేరు చెయ్యండి.. మహా ప్రభో

**ఎర్ర గొండ పాలెం, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**



ఎర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలో గొల్లపల్లి గ్రామం ఎస్సీ కాలనీ పరిధిలో త్రాగునీరు ట్యాంకి కి సంబంధించిన కొళాయి విరిగిపోవటం వల్ల గ్రామస్తులు రెండు రోజులు నుంచి నీటి కోసం ఇబ్బంది పడుతున్నారు వైస్సార్సీపీ పార్టీ కి సంబంధించిన సర్పంచి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని మాకు చాలా బాధాకరంగా ఉందనీ ఇలాంటి సర్పంచిని ఓట్లు వేసి గెలిపించినందుకు మాకే సిగ్గుచేటు గా ఉన్నది ఇప్పటికైనా కళ్ళు తెరిచి కొళాయిలు బిగించమని గొల్లపల్లి ఎస్సీ కాలనీ గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# బీసీలపై వైసిపి ది కపట ప్రేమ

● టీడీపీ యువ నాయకులు గౌరీ అమర్నాథ్

**చీరాల, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

చీరాల తెలుగుదేశం పార్టీ కార్యలయంలో గౌరీ అమర్నాథ్ మాట్లాడుతూ...వైకాపాలో జగన్ మోహన్ రెడ్డి ఒంటెద్దు పోకడతో బీసీ నాయకులు బయటకు వస్తున్నారు అని అన్నారు.వైసీపీ బీసీ సెల్ ప్రెసిడెంట్ జంగా కృష్ణమూర్తి బయటకు వచ్చి బీసీ నాయకులకు పార్టీలో గౌరవం లేదని అన్నారు.బీసీల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అని ఆ పార్టీలోని నేతలే అంటున్నారు అని అన్నారు. జంగా కృష్ణమూర్తి చెప్పడంతో జగన్ రెడ్డి అసలు స్వరూపం బయటపడింది అని అన్నారు.బీసీలపై జగన్ రెడ్డి కపట ప్రేమను చూసి ఓట్లు వేసి బీసీ సోదరులు అంతా మోసపోయారు అని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు,బడుగూ బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు గా మారింది అని అన్నారు.సామాజిక న్యాయం అని పేరుతో బీసీలను మోసం చేస్తున్నాడని అన్నారు.ఎంతోమంది బీసీ నాయకులు వైకాపాకు దూరం అవుతున్నారు అని అన్నారు.రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు వైసీపీలో సరైన న్యాయం జరగలేదు అన్నారు. నా ఎస్టీ, నా ఎస్సీ, నా బీసీలు అని జగన్ రెడ్డి ప్రేమతో ఆయా సామాజిక వర్గాల వారిని వంచిస్తున్నాడు అన్నారు. బీసీలకు తాత్కలికంగా కొన్ని పదవులు ఇచ్చి నోరు మూయిస్తున్నారు అన్నారు. కేవలం పదవులు ఇవ్వడం సామాజిక న్యాయమా,రాష్ట్రంలో ఉన్నటువంటి కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. కార్పొరేషన్లు పేరుకు మాత్రమే ఉన్నాయి తప్ప కార్పొరేషన్లకు నిధులే లేవు.వైసీపీలో బీసీలు తమ ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తున్నారు. అని అన్నారు.



## న్యాయవాదులకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్:దేవరపల్లి రంగారావు



**చీరాల, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

చీరాల కోర్టు ప్రాంగణంలోని న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఏపీ భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలని దీక్ష చేపట్టారు.ఈ దీక్షకు మద్దతుగా చీరాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దేవరపల్లి రంగారావు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ...జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక చట్టం యాక్ట్ 27/ 23 ఏపీ భూహక్కుల చట్టం 2022 ను రద్దు చేయాలని,భూములపై యాజమాన్య హక్కులను నిర్వీర్యం చేస్తూన్నారని, రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అని అన్నారు.న్యాయ వ్యవస్థ ప్రమేయం లేకుండా న్యాయ అన్యాయల పరిశీలన రెవెన్యూ చేతుల్లోకి మారితే సామాన్యులకు భంగం వాటిల్లు తుందన్నారు.ఈ క్రమంలో ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేయాలని,లేకుంటే న్యాయ వాదుల పోరాటానికి మా మద్దతు మరియు సహకారం ఉంటుందని అని తెలియజేసారు.అనంతరం వైసిపి ప్రభుత్వం తెచ్చిన జీవోను రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి విజయ్ కుమార్, చలపతిరావు, మస్తాన్ రావు,సాయిబాబా,చంద్ర మరియు న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలా శ్రీధర్‌కు జనసేన పార్టీలో కీలక బాధ్యతలు



**చీరాల, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**


జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 2024 ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాల్గొనే కార్యక్రమాలు సభలకు సంబంధించిన ఏర్పాట్ల పర్యవేక్షణ నిమిత్తం నియమించిన కమిటీలో చీరాల నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నేత ఆలా శ్రీధర్ కు సముచిత స్థానం లభించింది.ఈ మేరకు మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది.సెంట్రల్ ఆంధ్రజోన్ లో శ్రీధర్ ఈ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది.ఈ సందర్భంగా ఆలా శ్రీధర్ మాట్లాడుతూ...జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ లో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా నియమించటం చాలా ఆనందంగా ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో తమ వంతుగా బాధ్యతగా నిశ్వారాదంగా పనిచేసేందుకు జనసేన పార్టీ గెలుపు దిశగా కృషి చేస్తానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సెంట్రల్ ఆంధ్ర పరిధిలో అన్ని నియోజకవర్గంలో పర్యటన చేయనట్లు తెలిపారు.ఈ అవకాశం కల్పించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి,పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కి,అలా అనిల్ కుమార్ కి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జామ ఆకులు ఆ సమస్యను తగ్గిస్తుందా?

జామకాయలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో మనం చూస్తూనే ఉంటాం.. జామ కాయలు మాత్రమే కాదు.. జామ ఆకులు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు.. జామకాయల్లో కేలరీలు తక్కువగా, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈపండ్లు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తాయి. అలాగే దీని ఆకులు కూడా మనకు మంచి మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు..ఈ ఆకులను హెర్బల్ టీగా కూడా ఉపయోగిస్తారు. ఇది మన శరీరాన్ని ఎన్నో శారీరక సమస్యల నుంచి కాపాడుతుంది. రోజూ జామపండును తినడం వల్ల శరీరంలో విటమిన్లు, ఖనిజాల లోపం పోతుంది. ఈ పండు మీరు బరువు తగ్గడానికి కూడా ఎంతో సహాయపడుతుంది. అయితే సంతానోత్పత్తిని పెంచడానికి ఈ ఆకులు ఉపయోగపడతాయని చెబుతున్నారు.. సంతానోత్పత్తిని పెంచడానికి జామకాయ ఉత్తమ మార్గమని నిపుణులు అంటున్నారు. దీనిని తీసుకోవడం వల్ల మహిళల్లో అండోత్సర్గము, సంతానోత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇందుకోసం జామ పండ్లను తినొచ్చు. లేదా జామ ఆకులను మరిగించి హెర్బల్ టీగా తాగొచ్చు.. ఇలా చెయ్యడం వల్ల ఇలా చెయ్యడం వల్ల ఆడ, మగ ఇద్దరిలో సంతానలేమి సమస్యలు తగ్గుతాయి.. తాజా జామ ఆకులను పేస్ట్ లా చేసి పొట్ట కింది భాగంలో అప్లై చేయడం వల్ల పీరియడ్స్ తిమ్మిరి నుంచి ఉపశమనం కలుగుతుంది. అలాగేజామ ఆకులను పొడి చేసి రోజూ అర టీస్పూన్ తీసుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గుతుంది.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు.



## వంట గది వాసన రాకుండా ఈ టిప్స్ పాటించండి?



మనం ఎప్పుడు కూడా వంటగదిని శుభ్రంగా ఉంచుకోవడానికి చాలా రకాలుగా ప్రయత్నిస్తూ ఉంటాము. అందుకోసం అనేక రకాల చిట్కాలను ఇంకా స్ప్రేలను వాడుతూ ఉంటాము.ఎందుకంటే ఇలా చేయడం వల్ల వంటగది శుభ్రపడుతుంది.ఇంకా తళతళ మెరుస్తుంది. అయినా కానీ వంటగది నుండి ఎప్పుడూ దుర్వాసన వస్తూనే ఉంటుంది. మన వంటగదిలో ఉండే చెత్తడబ్బా నుండి, వంటగదిలో వండే ఘాటు మసాలా కూరల నుండి వాసన వస్తూనే ఉంటుంది. నాన్ వెజ్ వండిన రోజూ అయితే ఈ వాసన మరీ ఎక్కువగా ఉంటుంది.అయితే ఇలా వాసన రాకుండా ఉండాలంటే మనం కొన్ని రకాల టిప్స్ పాటించాలిసి ఉంటుంది.ఈ టిప్స్ పాటించడం వల్ల వంటగది నుండి ఘాటు వాసన రాకుండా ఉంటుంది. వంగటది నుండి దుర్వాసనలు ఇంకా ఘాటు వాసనలు రాకుండా నిరోధించే టిప్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. వంటగది నుండి వాసన రాకుండా చేయడంతో పాటు వంటగదిని శుభ్రంగా ఉంచడంలో బేకింగ్ సోడా మనకు చాలా సహాయపడుతుంది. ఇందు కోసం ఒక గిన్నెలో బేకింగ్ సోడాను ఉంచి గదిలో ఒక మూలన ఉంచాలి. ఇలా చేయడం వల్ల వంటగది నుండి వాసన అనేది రాకుండా ఉంటుంది. అలాగే మీరు ఇందులో బేకింగ్ సోడాకు బదులుగా వెనిగర్ ను కూడా ఉంచవచ్చు.ఇంకా అలాగే ఒక గిన్నెలో నీటిని తీసుకుని అందులో బేకింగ్ సోడా వేసి కలపాలి. ఆ తరువాత ఈ నీటితో కిచెన్ ను శుభ్రం చేసుకోవాలి. ఇక ఇలా చేయడం వల్ల వంటగది శుభ్రపడడంతో పాటు వాసన కూడా రాకుండా ఉంటుంది. ఇంకా అలాగే ఒక గిన్నెలో నీటిని తీసుకోవాలి. ఇందులో దాల్చిన చెక్క ముక్కలు ఇంకా నిమ్మ లేదా నారింజ తొక్కలు వేసి ఉడికించాలి. అయితే ఇలా ఉడికించడం వల్ల వంటగదిలో చక్కటి వాసన వస్తుంది. ఈ విధంగా ఈ టిప్స్ పాటించడం వల్ల వంటగది నుండి చక్కటి వాసన వస్తుంది. రూమ్ స్ప్రేలు వంటివి నచ్చని వారు ఈ టిప్స్ పాటించడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

## ఇంట్లో తాబేలు ప్రతిమను ఏ దిక్కులో ఉంచాలి..?



తాబేలును శ్రీమహావిష్ణువు అవతారంగా భావిస్తారు. అందుకే తాబేలు ప్రతిమను ఇంట్లో ఉంచడం చాలా శుభప్రదంగా పరిగణిస్తారు. స్పటిక తాబేలు ఇంట్లో ఉంచడం ద్వారా వాస్తు దోషాలు తొలగిపోతాయి. తాబేలు ప్రతిమ విష్ణువుకు ప్రతిరూపం కాబట్టి దానిని ఇంట్లో ఉంచడం ద్వారా విష్ణువు భార్య లక్ష్మీదేవి కూడా ఇంట్లో నివసిస్తుంది. ఫలితంగా సానుకూల శక్తి ఉంటుంది. స్పటిక తాబేలు ఇంట్లో ఉంచితే సంపద, ధన ధాన్యాలు లభిస్తాయి. అంతేకాకుండా ఎలాంటి దుఃఖం, రోగాలు ఉండవు. వారి జీవితకాలం పెరుగుతుంది. ఉద్యోగం రాక ఇబ్బంది పడేవారు వాస్తు శాస్త్ర ప్రకారం తమ ఇంట్లో స్పటిక తాబేలు ఉంచుకోవాలి. ఇలా చేయడం వలన మధ్యలో ఆగిపోయిన వారి పని పూర్తవుతుంది. మంచి పురోగతి ఉంటుంది.అంతేకాకుండా ఆఫీసులో లేదా బెడ్ రూమ్ లో కూడా ఉంచితే అదృష్టం పొందవచ్చు. ఇది ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణిస్తారు. స్పటిక తాబేలు ఇంట్లో ఉంచితే మంచి శుభ ఫలితాలు పొందుతారు. అయితే దానిని సరైన దిశలో ఉంచినట్లయితే మంచి ఫలితాలు వచ్చే అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇంట్లో ప్రతికూల శక్తులను ప్రభావం చూపకుండా చేస్తుంది. ఇంటి ఉత్తర దిశలో స్పటిక తాబేలును ఉంచాలి. మంచి ఆరోగ్యం కోసం స్పటిక తాబేలును తూర్పు ముఖం వైపు పెట్టాలి. అలాగే నిద్ర పట్టడంలో ఇబ్బంది ఉంటే తల దగ్గర క్రిస్టల్ తాబేలు ఉంచాలి. నగదు లాకర్లో కూడా క్రిస్టల్ తాబేలును ఉంచవచ్చు దీని ద్వారా ఆస్తులు స్థిరంగా ఉంటాయి. స్పటిక తాబేలును పౌర్ణమి వెలుగులో ఉంచినట్లయితే శక్తివంతమైన ప్రయోజనాలు పొందుతారు. ఉపయోగంలో లేనప్పుడు స్పటిక తాబేలును కాటన్ బ్యాగులో ఉంచాలి. స్పటిక తాబేలు ఇంట్లో ఉంచడం వలన డబ్బు స్థిరంగా ఉంటుంది. దీర్ఘాయువు జీవించడానికి కూడా ఇది సహాయం చేస్తుంది. చుట్టూ ఉన్న వాతావరణం స్పటిక తాబేలు ద్వారా సమతుల్యం, శ్రావ్యంగా ఉంటుంది. అలాగే మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. పిల్లల చదువుపై బాగా దృష్టి పెట్టడానికి ఈ స్పటిక తాబేలు సహాయపడుతుంది. మొత్తానికి స్పటిక తాబేలును అదృష్ట ప్రతిమగా భావిస్తారు. దీనిని ఇంట్లో ఉంచుకోవడం ద్వారా మంచి ఫలితాలను పొందుతారు.

## బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ ద్వారా ఉమా మనోవికాస కేంద్రంకు నిత్యావసరాలు పంపిణీ



**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

స్థానిక కర్నూల్ రోడ్ లోని ఉమా మనోవికాస కేంద్రం కు బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ వారు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజంగ్ ట్రస్టి రామరాజు మల్లికార్జున రావు మాట్లాడుతూ నగరంలోని జపాలు చేసుకునే బ్రాహ్మణులు తమ సంక్షేమం కోసం ఈ ట్రస్ట్ ఏర్పాటు చేసుకున్నామని, దీనితో పాటు అవసరార్థులకు అవసరమైన సాయం చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నమ్మన్నారు. తమ ట్రస్ట్ ను ప్రభుత్వం వారి నియమ నిబంధనలకు అనుగుణంగా ట్రస్ట్ కింద రిజిస్టర్ చేసి, ఆదాయపు పన్ను శాఖ వారి పన్ను మినహాయింపు సౌకర్యం కూడా పొందామని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రం లో చిన్నారులకోసం తమవంతు సాయం గా ఈ చిరునవ్వు సాయం అందజేస్తున్నామన్నారు. ఇవి వారికి ఇది ఎంతమేర ఉపయోగపడతాయని కాకుండా తమవంతు ఉడతా భక్తి సాయంగా అందిస్తున్నమన్నారు. అనంతరం ఉమా మనో వికాస కేంద్రం నిర్వాహకులు మాట్లాడుతూ బ్రాహ్మణ సేవా ట్రస్ట్ వారు తమ కేంద్రం లోని చిన్నారులకు ఈ సాయం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఈ సాయం ఆ చిన్నారులకు ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. ఈ నిత్యావసరాలు పంపిణీ కార్యక్రమంలో ట్రస్టి (అడ్మినిస్ట్రేషన్) శివదేవుని మురళీధర్ శర్మ, సహాయ కార్యదర్శి శంకరమంచి శ్రీధర్ శర్మ, కోశాధికారి లంకా ప్రసన్న కుమార్ శర్మ, సభ్యులు చిలకపాటి రామారావు శర్మ, పేర్ణమిట్ట నరసింహా రావు శర్మ, భారతుల సత్యనారాయణ శర్మ, మొలకలీడు ప్రహ్లాద శర్మ, పూరే సాయి వేంకట రమణ శర్మ, నెల్లూరి సాయి మణికంఠ శర్మ, సంఘభోట్ల ప్రసాద్ శర్మ, కూరాతి ప్రసాద్ స్రమా, దోసపాటి ఫణి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## హిందూమతంలో కాకి చాలా ప్రత్యేకం.. ?

హిందూ మతంలో గ్రహాలకు ప్రత్యేక స్థానం ఉంది. నవ గ్రహాల్లో సూర్యుడి తనయుడు శనీశ్వరుడిని న్యాయ దేవుడు అని పిలుస్తారు. శనీశ్వరుడు శివునికి గొప్ప భక్తుడు. కర్మ ప్రదాత అయిన శనీశ్వరుడు వ్యక్తికి చేసే పనులకు తగిన ఫలితాలను ఇవ్వడమే కాదు.. మంచి పనులను చేసే వ్యక్తిపై తన ఆశీర్వాదాలను ఇస్తాడు. చెడు కర్మలు చేస్తే తగిన విధంగా శిక్షలను ఇస్తాడు. శనీశ్వరుడు సాధారణంగా చేతిలో కత్తి, విల్లుని ధరించి దర్శనమిస్తాడు. ఇవి శిక్షలకు, న్యాయాలను ఇచ్చే సామర్థ్యానికి సూచనగా భావిస్తారు. అయితే శనీశ్వరుడు కాకిపై స్వారీ చేస్తూ కనిపిస్తాడు. అయితే శనిదేవుడికి ఒకటి కాదు 9 వాహనాలు ఉన్నాయి. ప్రతి వాహనానికి ఒక విశిష్టత ఉంది. పురాణాల ప్రకారం శనీశ్వరుడి వాహనం అయిన కాకి ఆధ్యాత్మిక జీవుల్లో ఒకటి. ఇది ప్రమాదాన్ని సులభంగా పసిగట్టడమే కాకుండా.. తాను ఎక్కడ నివసించినా ఆ పరిసరాలు అందంగా ఉండేలా చూస్తుంది. ఆనందాన్ని ఇస్తుంది. శనీశ్వరుడి అనుగ్రహం వల్ల కాకులు ఎప్పుడూ అనారోగ్యం బారిన పడవని కూడా నమ్మకం.

కాకి శనీశ్వరుడు వాహనం ఎలా అయింది?

హిందూ పురాణాల ప్రకారం సూర్యుడి భార్య సంధ్య . సూర్యుడి వేడిని తట్టుకోలేక తన నీడను సృష్టించి ఛాయ అనే పేరుతో సూర్యుడి సేవకు వినియోగించి తపస్సు చేయడానికి వెళ్ళింది. సంధ్య తన ఇద్దరు పిల్లలైన యమ, యమునా దేవిని ఛాయకు అప్పగించింది. సంధ్య తపస్సు ముగిసే సమయానికి ఛాయ .. సూర్యుడులకు శనీశ్వరుడు జన్మించాడు. ఈ విషయం సంధ్యకు తెలియగానే ఆమె చాలా కోపం వచ్చింది. సూర్య దేవుడుకి అసలు విషయం తెలిసి ఛాయను, శనీశ్వరుడిని విడిచిపెట్టాడు. సంధ్య , సూర్యుడుల ప్రవర్తనకు విచారంతో.. ఛాయ శనీశ్వరుడుతో కలిసి అడవికి వెళ్ళింది. ఛాయ.. శనీశ్వరుడు అడవిలో నివసిస్తున్నారని తెలుసుకున్న సూర్యుడు, వారిద్దరినీ చంపడానికి అడవికి నిప్పంటించాడు. ఆ తర్వాత ఛాయ నీడగా మారి మంటల నుండి తప్పించుకుంది. అయితే శనీశ్వరుడు మంటల్లో చిక్కుకున్నాడు. అంతేకాదు శనీశ్వరుడుతో కలిసి అడవుల్లో నివసిస్తున్న వారు మరణించారు. ఈ సమయంలో ఒక కాకి ఆ మంటల నుండి శనీశ్వరుడిని బయటకు తీసింది. అప్పటి నుంచి కాకి శనీశ్వరుడికి ఇష్టమైనదిగా మారింది. ఆ తర్వాత కాకిని తన వాహనంగా చేసుకున్నాడు. ఒకరోజు కాకి శనిదేవునితో కలిసి కాకిలోకం చేరుకుంది. కాకి తల్లి శనీశ్వరుడిని తన కొడుకు అని సంబోధించి ప్రేమ, ఆప్యాయతలను పంచింది. కాకి తన తల్లిని శనీశ్వరుడు కూడా తమ ఉంచుకుందామని కోరతాడు. దీంతో శనీశ్వరుడు తన ఉంచుకుని ప్రేమగా చూసుకుంటుంది. అనంతరం శనిదేవుడు కాకిని తన వాహనంగా చేసుకున్నాడు.

# బీసీ సోదర రౌండ్ టేబుల్ సమావేశం

**పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్**

**నెల్లూరు బ్యూరో, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

నెల్లూరు పట్టణంలోని బాల పేరయ్య కళ్యాణ మండపంలో బిసి సోదర రా కదిలి రా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. రాజ్యాధికారం బీసీలు అనే చర్చా వేదిక కు సంపత్ రాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని దక్కుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో మాత్రమే అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించడమే కాకుండా గతంలో పలు పర్యాయాలు తెలుగుదేశం ప్రభుత్వం లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ వారికి విధులు ,నిధులు కూడా కేటాయించడం జరిగిందని తద్వారా సామాజిక వర్గానికి చెందిన అనేకమందికి కొన్ని సంక్షేమ కార్యక్రమాల ద్వారా వారి యొక్క జీవన ఉపాధి మెరుగుపరచుటకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. కానీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విధులు నిధులు లేని పదవులు 56 కార్పొరేషన్లను ఏర్పాటుచేసి కేవలం బీసీలను ఉత్సవ విగ్రహాలు లాగా చూశారని మండిపడ్డారు.స్థానిక సంస్థలలో 34% రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి రాష్ట్రంలో 16 వేల ఎనిమిది వందల మంది బలహీన వర్గాల వారిని సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా, జడ్పీ చైర్మన్లుగా, మునిసిపల్ చైర్మన్గా కార్పొరేషన్ మేయర్లుగా అవకాశం లేకుండా చేసిందని ముఖ్యమంత్రి వైయస్ జగన్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగింది అని అంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ద్వారా బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయడం ద్వారా బీసీ సోదరి సోదరులకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ చుట్టూ అనేకమంది సలహాదారులను తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను ఏర్పాటు చేసుకొని లక్షల్లో జీతం తీసుకుంటూ రాష్ట్రంలో బీసీలకు అనేక కార్పొరేషన్ చైర్మన్ పదవులు రాజ్యసభ సభ్యులను చేసామని గొప్పగా చెప్పుకుంటున్నారని కానీ ఇచ్చినటువంటి పదవులకు వారికి ఎటువంటి విలువ లేదని కేవలం నామం మాత్రం విగ్రహాలు లాగా ఉన్నారని తెలిపారు. పదవులు




పొందినటువంటి బీసీ నేతలు మరియు ఇతర సామాజిక వర్గ నేతలు ఏదైనా రాష్ట్రంలో అవసరమైతే తన సామాజిక వర్గానికి చెందిన సలహాదారుల దగ్గరకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని దాన్ని బట్టి రాష్ట్రంలో బీసీలకు మరియు ఇతర సామాజిక వర్గాలకు వైసీపీ ప్రభుత్వం ఎంత మాత్రం విలువ ఇస్తుందో అర్థమవుతుందని అన్నారు. అంతేకాకుండా గత నాలుగున్నర సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో బీసీ సోదరులపై అనేక అక్రమ కేసులు బనాయించి తీవ్ర వేధింపులకు గురి చేశారని ఇది రాష్ట్రంలోని బీసీ సోదరులు ఎప్పుడు మర్చిపోరని గుర్తు చేశారు. రాష్ట్రంలో మళ్లీ బీసీ సోదరులు తలెత్తుకొని తిరిగి తమకున్న హక్కులను పొందాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ ద్వారా పదవులు ఇవ్వటమే కాకుండా నిధులు కూడా కేటాయించి బీసీ వర్గాల వారికి ప్రత్యేకంగా రాయితీపై సబ్సిడీ రుణాలు, స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ ద్వారా చేతివృత్తుల వారికి పరికరాల అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుటకు సహాయ సహకారాలు అందించిందని గుర్తు చేశారు. అలాగే బీసీ రైతులకు ట్రాక్టర్లు, బీసీ యువతకు ఉపాధి కొరకు రాయితీపై కార్లు తదితర మరెన్నో అవకాశాలు కల్పించడమే కాకుండా స్కాలర్షిప్ విదేశీ విద్య తదితర పథకాల ద్వారా విద్యార్థి విద్యార్థులకు ఉన్నత చదువులు అందే విధంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీంద్రబాబు తదితర బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా వారోత్సవాలు





**గూడూరు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణ నందు గూడూరు డిపో మేనేజర్ జి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మైథిలి నర్సింగ్ స్కూల్, మరియు శ్రీ విశ్వ భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల సహాయ సహకారాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తరువాత గూడూరు గ్యారేజ్ నందు భారీ అవగాహన సభ జరిగింది. ఈ సభకు గూడూరు డిపో మేనేజర్ జి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సభకి ముఖ్య అతిథులుగా గూడూరు యమ్ వి ఐ ఎం సునీల్ గూడూరు రూరల్ సీఐ జి వేణుగోపాల్ రెడ్డి గూడూరు పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ వి శ్రీహరి బాబు హాజరైనారు. ఎంవీఐ శ్రీ ఎం సునీల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరగకుండా ఉండటం కోసం డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సెల్ఫోన్ డ్రైవింగ్ తో జరిగే అనర్థాలు గురించి వివరించారు. సీఐ జి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ఆర్టీసీ డ్రైవర్ల యొక్క పాత్ర వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు రోడ్డు భద్రతకి వాహన చోదకులు కచ్చితంగా హెల్మెట్ ధరించవలెనని తెలియజేశారు మరియు ఇతర జాగ్రత్తల గురించి వివరించారు. ఎస్సై హరి బాబు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల జరిగే యాక్సిడెంట్ ల గురించి వివరించి, ట్రాఫిక్ నిబంధనలు మరియు పెనాల్టీలు గురించి తెలియజేశారు. డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీరో యాక్సిడెంట్ కోసం డ్రైవరు చేయవలసిన కృషి గురించి వివరించి వారి నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా గూడూరు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ భారతి స్కూల్లో జరిగిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతి ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఏ యమ్ ఫ్ బషీర్ అహ్మద్ ఎస్ టి ఐ మస్తానయ్య , సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్,రాఘవ రెడ్డి అధిక సంఖ్యలో గూడూరు పట్టణంలోని ఆటో డ్రైవర్లు మరియు లైట్ వెహికల్ డ్రైవర్లు మరియు హెవీ వెహికల్ డ్రైవర్లు మరియ ఏపీఎస్ ఆర్టీసీ సూపర్వైజర్స్ డ్రైవర్లు మరియు ఇతర ఉద్యోగులు హాజరైనారు.

# జగనన్నకు లబ్దిదారులే స్టార్ క్యాంపెయినర్లు





- **ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**
- **బస్ షెల్టర్ తో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**
- **రూ.70లక్షలతో ఎన్ఆర్జీయస్, జీజీఎంపీ పనులకు శంఖుస్థాపన**
- **సంక్షేమాభివృద్ధి కింద రూ.15.68 కోట్ల నిధులు**
- **విజయీభవయాత్రకు ఘన స్వాగతం పలికిన మండల ప్రజలు**

**మర్రిపాడు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

సంక్షేమం... అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రంలో ప్రజలందరి కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకునేందుకు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్క లబ్దిదారుడు స్టార్ క్యాంపెయినర్లుగా మారి జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర మంగళవారం మండల కేంద్రమైన మర్రిపాడులో నిర్వహించారు. విజయీభవయాత్రలో భాగంగా మర్రిపాడుకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి మర్రిపాడు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో బైక్ ర్యాలీగా మర్రిపాడు మండల కేంద్రానికి ఎమ్మెల్యేను తీసుకొచ్చిన నాయకులు అక్కడి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్ర మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మర్రిపాడులో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రూ.35లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.20.80 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం, రూ.17.67కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న విలేజ్ హెల్త్ క్లినిక్ తో నిర్మించిన మిల్కింగ్ చిల్లింగ్ సెంటర్ నిర్మాణాలు పూర్తి కావడంతో ప్రారంభోత్సవాలు నిర్వహించారు.విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో జనం గుండెల్లో జగనన్న గూడు కట్టుకున్నారని, ఆయన్ను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోనే అన్ని పార్టీలు జతకట్టాయని, కుట్రలు, కుతంత్రాలు, ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని, అలాంటి వారి మాటలను నమ్మవద్దని అన్నారు. జగనన్న బలం... ధైర్యం నమ్మకం ప్రజలేనని, దేవుడి దీవెనలు, ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు జగనన్న దారిదాపుల్లోకి ఆ పార్టీలు రాలేవని, 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ జెండాను రెపరెపలాడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం జగనన్న 124 సార్లు బటన్ నొక్కారని, జగన్నన కోసం వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని ప్రజలను కోరుతున్నామని అన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్షాలు ప్రజలను మోసం చేసేందుకు వస్తారని, ఇచ్చిన మాటకు కట్టుబడి, చెప్పినవన్ని చేసి చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కన్నారు.మర్రిపాడు పంచాయతీకి ఇప్పటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40లక్షలు అభివృద్ధి పనుల కింద అందచేసినట్లు వివరించారు. నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా రూ.15.68కోట్లను అందచేశారని, వీటిలో నేరుగా లబ్దిదారుల ఖాతాకు రూ.11.27 కోట్లు, నాన్ డిబిటి ద్వారా రూ.4.38 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు.మర్రిపాడుకు వైఎస్సార్ జలకళ పథకం ద్వారా ఇప్పటి వరకు 26 బోర్లకు రూ.10లక్షలు అందచేయడం జరిగిందని, ఎన్ఆర్జీయస్ ద్వారా రూ.1.28 కోట్లు అందచేయడం జరిగిందని, ఎంపీ నిధుల కింద రూ.5 లక్షలతో అభివృద్ధి పనలు నిర్వహించినట్లు తెలిపారు. జగనన్న లే అవుట్ల ద్వారా 49 మంది, స్వంత స్థలం కలిగిన వారికి 8 మంది లబ్ది చేకూరినట్లు వివరించారు. విద్యాభివృద్ధి కోసం జగనన్న 25 మంది వ్యిద్యార్థులకు ట్యాబ్ లు అందచేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు మర్రిపాడులో అందచేసిన సంక్షేమ పథకాల డిస్ ప్లే ఫ్లెక్స్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి భవిష్యత్తులో మర్రిపాడు ప్రజలు కోరిన అభివృద్ధి పనుల గురించి ఫ్లెక్స్ ను ఏర్పాటు చేసి రానున్న ప్రభుత్వంలో వీటిని తప్పక పూర్తి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం, ఎన్ఆర్జీయస్ ద్వారా మంజూరు అయిన రూ.70లక్షల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కార్యక్రమాను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, అధికారులు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త వాసుదేవరావు జన్మదిన వేడుకలు



**గూడూరు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

గూడూరు జాతీయ రహదారి కోట క్రాస్ రోడ్డు ఏ 5 హొటల్ ను అనుకుని ఉన్న చావా గార్డెన్స్ లోని అతిథి గృహంలో ప్రముఖ పారిశ్రామికవేత్త చావా వాసుదేవరావు 80వ పుట్టినరోజు వేడుకలను ఆయన శ్రేయోభిలాషులు,అభిమానులు ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి ఆయన చేత కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. జన్మదినం సందర్భంగా పట్టణంలో భారీ ఫ్లెక్సీ లు,లాలి పాఫ్ లు ఏర్పాటు చేశారు. అనంతరం ఆరికట్ల బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో జన్మించి వ్యాపార రీత్యా గూడూరు ప్రాంతానికి వచ్చి స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదిగి అనేక మందికి సహాయ కార్యక్రమాలు అందిస్తున్న వాసుదేవరావు భగవంతుడు ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కన్నెగంటి మోహన్ రావు వాసుదేవరావు ను శాలువాతో కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన శ్రేయోభిలాషులు శ్రీ బాలాజీ నిమ్మ మార్కెట్ వ్యాపారస్తులు అరికట్ల మస్తాన్ నాయుడు,బెల్లంకొండ మస్తాన్ నాయుడు, శ్రీనివాసులునాయుడు,మోహన్ రావు, కోవి గురవయ్య నాయుడు,సరుపూరు కిషోర్ నాయుడు, ఇనుకుర్తి మల్లికార్జున నాయుడు,కోవి భార్గవ్,పర్చూరు రమణయ్య గౌడ్, కే.నరేంద్ర, నిరంజన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్‌కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచారం

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**



గూడూరు పట్టణం 5వ వార్డు సత్రపు వీధి నందు స్థానిక నాయకులు వాటంబేటీ శివకుమార్,చెవూరు మదు, ఆరుముల్ల హరి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలన గురించి వివరించి,నవరత్నాల పేరుతో అందరిని మోసం చేసిందని తెలుపుతూ...రాష్ట్రం మరల తిరిగి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని,రేపు చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న మాజీ శాసన సభ్యులు %ు% నియోజకవర్గ ఇంచార్జ్ పాశం సునీల్ కుమార్ సతీమణి సంధ్యా రాణి ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,తక్కిళ్లపాటి చంద్ర మౌళి,అమరయ్య నాయుడు,మహిళలు గుండాల బారతి,లక్ష్మి,సుధ,యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ నుండి నాయి బ్రాహ్మణలు టీడీపీలో చేరిక



**గూడూరు, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణం నుండి వైసీపీ కి చెందిన 50 కుటుంబాల నాయి బ్రాహ్మణ వారిని,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, పార్లమెంట్ కమిటీ నాయి బ్రాహ్మణ సాధికార సభ్యులు ఈదర శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన-పాశం సునీల్ కుమార్ ,మాజీ శాసన సభ్యులు %ు% నియోజకవర్గ ఇంచార్జ్ నియోజకవర్గం సాధికార సమితి సభ్యులు దేవరపల్లి భాస్కర్,వావిల్ల శివయ్య,మాగులూరి మాదవ, మంగళపూరి గురునాదం, గోపాల్, దనంజయ ఆధ్వర్యంలో వేడిచర్ల వెంకటేశ్వర్లు, పెళ్లూరు నాగరాజు, పైడిపుల్ల మురళి కృష్ణ,కోడూరు రాజా, గోపాల్, మాదవ,తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు నాయిబ్రాహ్మణల కోసం ఆదరణ పథకం కింద వారికి సహాయం చేశారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మోసం చేసింది ఇక ఈ మోసపు మాటలు నమ్మలేక ఈ రోజు అందరూ వచ్చి చంద్రబాబు నాయుడు కి మద్దతుగా వచ్చి చేరడం చాలా సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం,పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో ఆకాష్ విద్యార్థులు అగ్రస్థానం



**తిరుపతి సిటీ, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

జేఈఈ మెయిన్స్ 2024 మొదటి సెషన్ లో అత్యుత్యము పర్సంటేజ్ తో ఆకాష్ బైజుస్ విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని ఆ విద్యాసంస్థల తిరుపతి శాఖ సీనియర్ అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ కుమార్ తెలిపారు. స్థానిక న్యూ బాలాజీ కాలంలోని ఆకాష్ బైజుస్ విద్యాసంస్థలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ పరీక్షల్లో తమ సమస్యకు చెందిన రిసి శేఖర్ శుక్ల 300 కు 300 మార్కులు 100 శాతం సాధించడం గర్వకారణం అన్నారు. దేశంలో ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ సంస్థలకు గేట్ వేగా జేఈఈ మెయిన్స్ ప్రాముఖ్యతను ఎత్తు చూపిన రిషి శేఖర్ శుక్ల ఆదర్శప్రాయమైన ప్రతిభను ప్రశంసించారు. అతనితోపాటు తిరుపతి ఆకాష్ బైజుస్ కు చెందిన రిత్విక్ 99.34, కే జయచంద్ర రెడ్డి 99.11, ఎం శివ చరణ్ 98.69, మరో 20 మంది విద్యార్థులు 98 శాతం మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులతో కలిసి నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం భరత్ కుమార్, బ్రాంచ్ హెడ్ నరసింహులు, ఇంజనీరింగ్ అక్కడ మీకు హెడ్ రామ రమేష్, గీత విద్యా సంస్థల చైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ‘తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మి షాకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య’

**సూళ్లూరుపేట ప్రతినిధి, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

సూళ్లూరుపేటలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం కోసం వచ్చిన శుభ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ఎదుట సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గారు తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మి షా కు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, కౌన్సిలర్ మీజూరు రామకృష్ణారెడ్డి, ఓజిలి మధు రెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, రెవిన్యూ అధికారులు ఉన్నారు.



## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజలు తెలియజేసిన సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని అభివృద్ధి పనుల కొరకు ఒక్కొక్క సచివాలయానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళి వెల్లడించారు గూడూరు పట్టణంలోని వాములమీట్ట లో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ శంకుస్థాపన చేశారు గూడూరు పట్టణంలోని వాములమీట్ట లో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ మేరీగా మురళి టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు స్థానికులు పలు సమస్యలను తెలియజేశారు ఎమ్మెల్సి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మౌలిక వసతుల సమస్యలను గుర్తించడం జరిగిందని తెలిపారు సిసి రోడ్లు కాలువల నిర్మాణం పరారంభించడం జరిగిందని త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, మీరా రెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు,సురేష్ రెడ్డి,గోపి యాదవ్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గంలో ఊపందుకుంటున్న కాంగ్రెస్

- సుడిగాలి పర్యటనలో బిజీ బిజీగా ఎంటెక్ బాబు
- మండల కమిటీ,బూత్ కమిటీలు ఏర్పాట్లు కు ప్రణాళికలు సిద్ధం




**బి యన్ కండ్రిగ, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి నియోజకవర్గ స్థాయిలో ఎంటెక్ బాబు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో నే బి యన్ కండ్రిగ మండలంలో కారణి మిట్ట గ్రామంలో కమిటీ ఏర్పాట్లు కు ప్రణాళికను సిద్ధం చేసి బూత్ స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం గ్రామస్తులు తో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ పేదవాళ్ళకి చేసిన మంచిని గుర్తు చేశారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చేసిన మంచినే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో షర్మిల ని గెలిపిస్తే రాజశేఖర్ రెడ్డి పేరు నిలబెట్టేలా రాష్ట్రాన్ని పరిపాలిస్తుంది అని తెలిపారు. ప్రత్యేక హెూదా,కావాలంటే షర్మిల ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలందరూ కూడా హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు , గ్రామస్థులు,యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అప్పు డబ్బులు అడిగినందుకు మహిళలపై దాడి

**బాలాయపల్లి, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

అవసరాలు నిమిత్తం మండలంలోని జయంపు గ్రామంలోని సబ్ స్టేషన్ లో సిఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కూరపాటి.రవి ఆదే గ్రామంకు చెందిన దేవరపల్లి సంపూర్ణమ్మ వద్ద రూ 8 వేలు తీసుకున్నాడు.ఆమే అప్పు అడిగినందుకు దాడిచేశాడని మంగళవారం పోలీసులకు పిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై మహబూబ్ సుభాన్ కథనం మేరకు గత నెలలో సబ్ స్టేషన్ లో సిఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న రవి.సంపూర్ణమ్మ వద్ద రూ 8 వేలు అప్పు తీసుకోవడం జరిగింది.ఆడబ్బ లు గత నెల క్రితం రూ 2 వేలు తిరిగిచ్చాడు.ఈ నెలలో 13 తేది రూ 6 వేలు ఇస్తామని చెప్పడంతో డబ్బులు అడిగినందుకు ఆమెపై గోడలకు దిగి దాడి చేశాడు.దింతో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## పవన్ కళ్యాణ్ స్నేహితులతో జనసేన,టీడీపీ ఆత్మీయ సమావేశం

- పవన్ కళ్యాణ్ అశయాలు ముందుకు తీసుకు వెళతాం
- ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుంటాం



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 13 (శ్రీచక్ర) :**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చిన్ననాటి స్నేహితులతో జనసేన, టీడీపీ నాయకుల ఆత్మీయ సమావేశం మంగళవారం చిల్లకూరులో జరిగింది. ఈ సందర్భంగా ఉన్నతమైన ఆశయాలతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ఎర్పాటు చేసి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అశయ సాధనకు ఉడతా భక్తి సాయంగా స్నేహితులుగా ఉన్న మేము పని చేస్తున్నామని, పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఎలా కలిసి, మెలిసి పని చేస్తున్నారో నియోజకవర్గం లో క్షేత్ర స్థాయిలో జనసేన, టీడీపీ కలిసి పని చేయాలని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్తలూరు సుందర రామిర్రెడ్డి, అనురూప్ లు కోరారు. అనంతరం గూడూరు టీడీపీ ఇంఛార్జి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే పవన్ కళ్యాణ్ టీడీపీతో కలిశారని నియోజకవర్గంలో జనసేన నాయకులు పూర్తి సహకారం అందిస్తున్నారని, ఎక్కడైనా జనసేన పార్టీ క్యాడర్ తో చిన్న పొరపొచ్చాలు ఉంటే టిడిపి నాయకులకతో సమన్వయం చేసి ముందుకు నడుస్తామని తెలిపారు. ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన సుందర రామిరెడ్డి, చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ పొత్తులు, సీట్లు విషయం పూర్తిగా పవన్ కళ్యాణ్ నిర్ణయమని, ఆయన ఆదేశాల మేరకు గూడూరులో ఉమ్మడి అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని అందుకు అనుగుణంగా జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాయలసీమ జోన్ 1 కన్వినర్ కొట్టే వెంకటేశ్వర్లు, గూడూరు జనసేన టీడీపీ కార్యక్రమాల పిఓసీ కె మోహన్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిసెట్టి ఇంద్రవర్ధన్, కుందర్తి నాగార్జున, అలిమేలు రాజశేఖర్, సనత్ కుమార్, అవినాష్, శంకర్ నాయకులు ఓంకార్, విజయ్, తిరుపాలు, చెంచు కృష్ణయ్య పరిమళ సాయి, కృష్ణ, మందపాటి మురళి రెడ్డి, శ్రికిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, వరదారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఉక్కిరెడ్డి మధుసూధన్ రెడ్డి, జి పోలయ్య, డీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.